3rd ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు





బ్యాంకు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారా?



CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 23 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 296/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## 8 కీలక బిల్లులకు ఏపీ శాసనమండలి

# ఆమోదం..!!

- లోకాయుక్త సవరణ బిల్లు 2024కు శాసనమండలి ఆమోదం..
- గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024కు శాసన మండలి ఆమోదం...
- ఏపీలో సహజవాయు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు మండలి ఆమోదం
- ఏపీ హిందూ ధార్మిక, మత సంస్థలు దేవాదాయ చట్ట సవరణ బిల్లుకు శాసన మండలి ఆమోదం
- ఏపీ మౌలిక సదుపాయాలు న్యాయపరమైన పారదర్శకత జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం
- ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024 రద్దుకు శాసనమండలి ఆమోదం..
- పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది...


**అమరావతి:** ఇప్పటికే శాసనసభలో ఆమోదం పొందిన 8 కీలక బిల్లులకు శుక్రవారం శాసనమండలి ఆమోదం తెలిపింది. విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి సీతారామ రాజు పేరు పెట్టాలని కేంద్ర పౌరవిమానయాన శాఖను కోరుతూ మండలి తీర్మానం చేసింది. చెత్తపన్ను విధిస్తూ గత ప్రభుత్వం చేసిన చట్టాన్ని శాసనమండలి రద్దు చేసింది... లోకాయుక్త సవరణ బిల్లు 2024కు శాసనమండలి ఆమోదం.. గూడ్స్ అండ్ సర్వీసెస్ సవరణ బిల్లు 2024కు శాసన మండలి ఆమోదం... ఏపీలో సహజవాయు వినియోగంపై జీఎస్టీ పన్నును తగ్గిస్తూ జీఎస్టీ సవరణ బిల్లుకు మండలి ఆమోదం... ఏపీ

మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరిన

# దీపం-2 పథకం..!!

2

లబ్ధిదారుల సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణం
ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతుంది
అత్యంత పారదర్శకంగా ఈ పథకం కొనసాగుతుంది..ఈ పథకంపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్



## వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో..

# 'స్వర్ణాంధ్ర 2047'

**రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాం**

- చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు..
- రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది..
- భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు
- "వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి
- చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు..వ్యవస్థలు విధ్వంసమయ్యాయి
- అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది... అప్పులు పరాకాష్ఠకు చేరాయి..
- తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు..
- వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టారు..
- ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం..బరితెగించి తప్పులు చేసి ఒప్పులుగా చిత్రీకరించారు
- అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది
- రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి
- వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది... ప్రజలను చైతన్యం చేయాలి
- మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది
- 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

'రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

**అమరావతి:** రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభలో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. "వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం. బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్-2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎకానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది. నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి. 2047 నాటికి మీ నియోజకవర్గం ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అందులో పొందుపర్చాలి. ప్రజలకు సేవ చేస్తే ఏ నియోజకవర్గమైనా గెలిపిస్తారు"అని చంద్రబాబు అన్నారు.

## తప్పు చేసిన ఏ ఒక్కరినీ ప్రభుత్వం

# విడిచిపెట్టదు

**తెదేపా కార్యకర్తల ధైర్యాన్ని, వైకాపా నేతల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారు**

- గత ఐదేళ్లలో అక్రమ కేసులతో ఎంత వేధించినా తెదేపా శ్రేణులు ధైర్యంగా నిలబడ్డారు
- సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది
- వైకాపా అధినేత జగన్, ఆయన పార్టీ నాయకులు కమిటీల ఓటింగ్‌కు వస్తున్నారా?
- జాగ్రత్తగా పని చేయమని బాధ్యతలను ఇస్తూ ఎక్కువ ఓట్లతో ప్రజలు మనల్ని గెలిపించారు
- ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు..
- ఎమ్మెల్యే తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి?
- విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతాం : మంత్రి లోకేశ్

2లో



**అమరావతి:** తెదేపా కార్యకర్తల ధైర్యాన్ని, వైకాపా నేతల పిరికితనాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి నారాలోకేశ్ అన్నారు. గత ఐదేళ్లలో అక్రమ కేసులతో ఎంత వేధించినా తెదేపా శ్రేణులు ధైర్యంగా నిలబడ్డారని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై పోలీసులు ఇచ్చిన నోటీసులకే వైకాపా నేతలు రాజకీయ సన్యాసం అంటున్నారని ఎద్దేవాచేశారు. నాడు తెదేపా కార్యకర్తలు తప్పు చేయలేదు కాబట్టే అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ పోరాటం చేశారని వెల్లడించారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ ప్రభుత్వం విడిచిపెట్టదని మంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో మంత్రి లోకేష్ చిట్‌చాట్ చేశారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని పేర్కొన్నారు. వైకాపా అధినేత జగన్, ఆయన పార్టీ నాయకులు కమిటీల ఓటింగ్‌కు వస్తున్నారా? అని ఎమ్మెల్యేలను ఆరాతీశారు. బలం లేనప్పుడు పోటీ ఎందుకు పెట్టాలని ప్రశ్నించారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేలతో మంత్రి లోకేశ్ చర్చించారు. జాగ్రత్తగా పని చేయమని బాధ్యతలను ఇస్తూ ఎక్కువ ఓట్లతో ప్రజలు మనల్ని గెలిపించారన్నారు. ఎమ్మెల్యేల వినతులపై లోకేశ్ స్వయంగా స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు.

## వైకాపా హయాంలో... రూ.331 కోట్ల ఉపాధి హామీ

# నిధుల మళ్లింపు

**జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టాం**

**సంక్రాంతి లోపు వీటిని పూర్తి చేస్తాం : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

సాగు పనులను ఉపాధి హామీకి అనుసంధానంపై పరిశీలిస్తాం
ఉపాధి హామీ కింద కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేయవచ్చు
శ్మశానాల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవచ్చు...గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసింది

**అమరావతి:** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపట్టినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సంక్రాంతి లోపు వీటిని పూర్తి చేస్తామన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గతంలో వైకాపా హయాంలో ఉపాధి పథకం నిధుల మళ్లింపు, జాబ్ కార్డుల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేస్తున్నట్లు చెప్పారు. సాగు పనులను ఉపాధి హామీకి అనుసంధానంపై పరిశీలిస్తామని చెప్పారు. ఉపాధి హామీ కింద కాలువల్లో పూడిక, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేయవచ్చన్నారు. శ్మశానాల ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవచ్చని పేర్కొన్నారు. గతంలో రూ.331 కోట్ల ఉపాధి హామీ నిధుల మళ్లింపుపై విచారణ చేస్తున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను



నాశనం చేసిందని విమర్శించారు.

సూర్య



# మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరిన
# దీపం-2 పథకం..!!

**లబ్ధిదారుల సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణం**

**ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతుంది**

**అత్యంత పారదర్శకంగా ఈ పథకం కొనసాగుతుంది..ఈ పథకంపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు**

**రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ:** ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ప్రారంభించిన దీపం-2 పథకం లబ్ధిదారుల సంఖ్య మూడు వారాల్లోనే 50 లక్షల మైలురాయిని చేరుకోవడం గర్వకారణమని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శుక్రవారం విజయవాడ, కృష్ణలంకలోని కోత మిషన్ రోడ్డు ప్రాంతంలో జరిగిన దీపం-2 ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతుం



దని తెలిపారు. అత్యంత పారదర్శకంగా ఈ పథకం కొనసాగుతుందని చెప్పారు. ఈ పథకంపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, పౌర సరఫరాల కార్పొరేషన్ వీసీ, ఎండీ జి.వీర పాండ్యన్, జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధిమీనా, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య తదితరులతో కలిసి పథకం లబ్ధిదారులైన ఎం.కోటేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ముచ్చటించారు.

## పవన్‌ను ఆలింగనం చేసుకున్న బొత్స..

**అసెంబ్లీ వద్ద ఆసక్తికర పరిణామం**



**అమరావతి:** ఏపీ అసెంబ్లీ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. డిప్యూటీ సీఎం పవన్‌ను వైకాపా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆలింగనం చేసు కున్నారు. అసెంబ్లీ వెలుపల పవన్ కారెక్కేందుకు వస్తుండటం చూసి వైకాపాకు చెందిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మె ల్సీలు పక్కకు వెళ్లిపోయారు. అదే సమయంలో బొత్స సత్యనారాయణ ఎదురుగా నిలబడి పవన్‌కు నమస్కారం పెట్టారు. బొత్స స్పందన చూసి పవన్ ఆయనకు ఎదురెళ్లారు. దీంతో బొత్స కూడా వెళ్లి ఆలింగనం చేసుకున్నారు. పవన్ బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి వెళ్లారు.

## జగన్ ఏపీ పరువు తీశారు: షర్మిల

**ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ రూ.1,750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు.**

**హైదరాబాద్:** ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ రూ.1,750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో స్పష్టంగా వెల్లడైందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఈ అవినీతి కేసుతో అదానీ దేశం పరువు, జగన్ రాష్ట్రం పరువు తీశారని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "అమెరికా ఏజెన్సీలు గౌతమ్ అదానీ, మరికొందరిపై అభియోగాలు చేశాయి. భారత్‌లో అదానీ కొన్ని ఒప్పందాలు చేసుకున్నారు. ఈ క్రమంలో కొన్ని రాష్ట్రాల సీఎంలకు లంచాలు ఇచ్చినట్లు



వెల్లడైంది. రూ.2,100కోట్లు చెల్లించినట్లు అమెరికా దర్యాప్తు ఏజెన్సీ తేల్చింది. రూ 1,750 కోట్లు జగన్‌కు లంచం ఇచ్చినట్లు స్పష్టంగా వెల్లడైంది. ఆధారాలు ఉన్నందున కేసులు పెట్టినట్లు ఆ ఏజెన్సీలు పేర్కొన్నాయి. గౌతమ్ అదానీపై విచారణ జరిపితే ఈ విషయం బయటకు వచ్చింది. అమెరికా ఏజెన్సీలు బయటపెట్టే వరకు ఇది బయటకు రాలేదు. లంచాల కోసం జగన్ ఆంధ్రప్రదేశ్‌ను సొంత జాగీరులా వాడుకున్నారు. విద్యుత్ ఒప్పందాల పేరిట అదానీ నుంచి రూ.1,750కోట్ల లంచం తీసుకోవడంపై విచారణ జరిపించాలి. డేటా సెంటర్, సబ్‌మెరైన్, గంగవరం, కృష్ణపట్నం పోర్టు సహా అదానీతో జరిగిన ఒప్పందాలన్నీ రద్దు చేయాలి. ఒక్కో ఒప్పందానికి జగన్ ఎంత లంచం తీసుకున్నారో తేల్చాలి. ఆయన అక్రమాలతో ప్రజలపై రూ.వేలకోట్ల భారం పడుతోంది"అని షర్మిల అన్నారు.

## బ్యాంకు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారా?

**భారీగా కొలువులతో నోటిఫికేషన్ విడుదల.. డిగ్రీ అర్హత**

**బ్యాంకు ఉద్యోగాల కోసం సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న వారికి గుడ్ న్యూస్.. దేశ వ్యాప్తంగా ఉన్న పలు బ్రాంచుల్లో కొలువుల భర్తీకి కర్ణాటక బ్యాంక్ నోటిఫికేషన్ జారీ చేసింది. డిగ్రీ పూర్తి చేసిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు..**

దేశ వ్యాప్తంగా ఉన్న కర్ణాటక బ్యాంకు బ్రాంచుల్లో.. కస్టమర్ సర్వీస్ అసోసియేట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ జారీ చేసింది.




బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి కలిగిన వారు నవంబర్ 30, 2024వ తేదీలోగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా నియామకాలు చేపడతారు. మొత్తం ఖాళీల వివరాలు ఇంకా తెలియజేయలేదు. త్వరలోనే బ్రాంచుల వారీగా పోస్టుల వివరాలు అందుబాటులో ఉంచనున్నారు. కర్ణాటక బ్యాంకులో కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం లేదా బోర్డు నుంచి ఏదైనా స్పెషలైజేషన్‌లో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. వయోపరిమితి నవంబర్ 01, 2024 నాటికి గరిష్ఠంగా 26 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు వయోపరిమితిలో ఐదేళ్ల వరకు సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో నవంబర్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.700, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.600 చొప్పున ఫీజు చెల్లించాలి. ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.24,050 నుంచి రూ.64,480 వరకు జీత భత్యాలు చెల్లిస్తారు.

**రాత పరీక్ష విధానం..** రాత పరీక్ష మొత్తం 200 ప్రశ్నలకు 200 మార్కులకు ఉంటుంది. పరీక్ష వ్యవధి 135 నిమిషాలు. రీజనింగ్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు, కంప్యూటర్ నాలెడ్జ్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ విభాగం నుంచి 40 ప్రశ్నలకు 40 మార్కులు కేటాయిస్తారు. బెంగళూరు, చెన్నై, ముంబయి, న్యూఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, పుణె, మంగళూరు, ధార్వాడ్/ హుబ్బళ్లి, మైసూరు, శివమొగ్గ, కలబురగి నగరాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తారు.

## ఏపీ శాసనసభలో తొలిసారి కాగ్ నివేదిక..

**26.45 శాతం పెరిగిన వ్యయం**





**అమరావతి:** తొలిసారి ఏపీ శాసనసభలో కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (సీఎఫ్ఎంఎస్)పై కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను ఇచ్చింది. 2018 నుంచి సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్లు స్పష్టం చేసింది. 2022-23లో ఏపీ రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయని.. వ్యయం 26.45 శాతం పెరిగినట్లు వెల్లడించింది. 2021-22తో పోలిస్తే రెవెన్యూ లోటు రూ.8,611 కోట్లతో 405 శాతం పెరిగిందని పేర్కొంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూలోటు రూ.43,487 కోట్లు ఉన్నట్లు కాగ్ తెలిపింది.

## మృత్యువు పొలికేక.. పిట్టల్లా రాలిపోతున్న యువత!

**కర్నూలులో మరో ఘోరం..**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. అప్పటి వరకూ స్నేహితుడి పెళ్లిలో అల్లరి చేస్తూ అందరినీ నవ్వించిన యువకుడు ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు.. ఏం జరిగిందో అర్థం చేసుకునేలోపు ఆయువు తీరిపోయింది..**

**కర్నూలు, నవంబర్ 22:** ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా పలువురు వ్యక్తులు చావు వచ్చి అప్పటికప్పుడు పిలిచినట్లుగా అక్కడికక్కడే కుప్పకూలి మరణిస్తున్నారు. నెలల పసికందు నుంచి ఉడుకు రక్తం యువత వరకు జనాలు పిట్టల్లా రాలిపోతున్నారు. గతంలో ఎన్నడూలేనిది ఇప్పుడే ఎందుకు ఇలా జరుగుతుందో తెలియక యువత ఆందోళన చెందుతుంది. తాజాగా ఏపీలో మరో సంఘటన చోటు చేసుకుంది. స్నేహితుడి పెళ్లికి వెళ్లి, స్టేజ్‌పై నవ దంపతులకు శుభాకాంక్షలు చెబుతుండగా మృత్యువు పిలిచింది. అంతే..అక్కడికక్కడే గుండెపోటుతో ప్రాణాలొదిలాడు. ఈ విషాద ఘటన కర్నూలు జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం పెనుమాడ గ్రామంలో ఓ జంట పెళ్లి వేడుక జరుగుతుంది. నూతన దంపతులకు పలువురు స్టేజ్‌పైకి వచ్చి కానుకలు ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్నారు.



ఇంతలో వంశీ అనే వ్యక్తి తన స్నేహితులు కొంత మందితో స్టేజ్‌పైకి వచ్చాడు. నవవధువరులకు వారంతా గిఫ్ట్ ఇచ్చారు. వారిచ్చిన బహుమతిని వరుడు తెరచి చూస్తుండగా.. స్నేహితులంతా ఆనందంగా నవ్వుతూ చూడసాగారు. ఇంతలో వంశీ ఒక్కసారిగా స్టేజ్‌పైనే కుప్పకూలాడు. ఏం జరుగుతుందో తెలిసేలోపు అక్కడే ప్రాణాలొదిలాడు. వంశీ అమెజాన్‌లో ఉద్యోగి. బెంగళూరులో విధులు నిర్వహిస్తున్న వంశీ.. స్నేహితుడి పెళ్లికి వచ్చి ప్రాణాలొదలడంతో బంధుమిత్రులు విషాదంలో మునిగి పోయారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో వరుడు బహుమతిని విప్పుతుండగా.. వంశీ తన ఎడమ వైపుకు వంగి బ్యాలెన్స్ కోల్పోవడం కనిపిస్తుంది. వెంటనే అతన్ని ధోన్ సిటీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు వంశీ చనిపోయినట్లు ప్రకటించారు.

## తప్పు చేసిన ఏ ఒక్కరినీ ప్రభుత్వం విడిచిపెట్టదు

(మొదటిపేజి తరువాయి) ఎమ్మెల్యే తనకు ఇచ్చిన ప్రతీ వినతిపత్రంలో ఎన్ని పరిష్కారమయ్యాయి? కాకపోతే అందుకు గల కారణాలు వివరిస్తూ స్టేటస్ రిపోర్ట్ ఇచ్చారు. కేంద్ర మంత్రులకు వినతిపత్రం ఇస్తే వారు సమాధానం ఇస్తున్న విధానాన్ని ఇక్కడా అమలు చేస్తున్నామని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఈ విధానాన్ని మరింత పటిష్ఠం చేస్తామన్నారు. పాఠశాలల సమయం పెంపుపై భిన్నాభిప్రాయాలు వస్తున్నాయని ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా మాత్రమే ప్రస్తుతం దీన్ని అమలు చేస్తున్నామని, వస్తున్న ఫీడ్ బ్యాక్‌కు తగ్గట్లు నిర్ణయాలను మార్చుకుంటామని తెలిపారు. విద్యార్థుల్లో శారీరక, మానసిక వికాసం పెంచేలా స్పోర్ట్స్ యాక్టివిటీస్ పెంచుతామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## 8 కీలక బిల్లులకు ఏపీ శాసనమండలి ఆమోదం

(మొదటిపేజి తరువాయి) హిందూ ధార్మిక, మత సంస్థలు దేవాదాయ చట్ట సవరణ బిల్లుకు శాసన మండలి ఆమోదం.. ఏపీ మౌలిక సదుపాయాలు న్యాయపరమైన పారదర్శకత జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు ఆమోదం.. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ 2024 రద్దుకు శాసనమండలి ఆమోదం.. పీడీ యాక్ట్ సవరణ బిల్లు 2024కు ఆమోదం తెలిపింది. కీలక బిల్లులకు ఆమోదం తెలిపిన అనంతరం శాసనమండలి నిరవధిక వాయిదా పడింది.

## శభాష్.. నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్లు..

**మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు**

**పుట్టపర్తి ఆర్టీసీ బస్ డిపో డ్రైవర్ల నిజాయితీ చాటుకున్నారు. ఓ ప్రయాణీకుడు ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన బంగారు నగలు, కీలక దాక్యుమెంట్లను తిరిగి ఆ వ్యక్తికి అప్పగించారు. దీనిపై టీవీ9 కథనానికి ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ద్వారా నిజాయితీ చాటుకున్న ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లకు అభినందనలు తెలిపారు.**

పుట్టపర్తి ఆర్టీసీ బస్ డిపో డ్రైవర్ల నిజాయితీ చాటుకున్నారు. ఓ ప్రయాణీకుడు ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన బంగారు నగలు, కీలక దాక్యుమెంట్లను తిరిగి ఆ వ్యక్తికి అప్పగించారు. దీనిపై టీవీ9 కథనానికి ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. ద్వారా నిజాయితీ చాటుకున్న ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లకు అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. నెల్లూరుకు చెందిన సోమయ్య




అనే ప్రయాణికుడు పుట్టపర్తి-నెల్లూరు సర్వీస్ ఆర్టీసీ బస్సులో బంగారు నగలు, కీలక డాక్యుమెంట్లు మరచిపోయాడు. ఈ క్రమంలో పుట్టపర్తి ఆర్టీసీ డిపో డ్రైవర్లు నారాయణ, శేఖర్ తమ నిజాయితీని చాటుకున్నారు. పోగొట్టుకున్న వస్తువులను తిరిగి ప్రయాణికుడుకి అందజేశారు. ఆర్టీసీ డ్రైవర్ల నిజాయితీని మెచ్చుకుంటూ టీవీ9 కథనం ప్రసారం చేసింది. ఆర్టీసీ డ్రైవర్ల నిజాయితీపై టీవీ9 లో ప్రసారమైన కథనాన్ని ట్యాగ్ చేస్తూ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ లో డ్రైవర్లను అభినందించారు. హీరోలు ఎప్పుడూ టోపీలు ధరించరు - కొన్నిసార్లు యూనిఫాం ధరించి బస్సులు నడుపుతారు. పుట్టపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు నారాయణ, శేఖర్ చిత్తశుద్ధి, అంకితభావానికి నిజమైన అర్థం అంటూ రాసుకొచ్చారు. ప్రయాణికులలో ఒకరు పొరపాటున బస్సులో బంగారు ఆభరణాలు, కీలకమైన పత్రాలను మరిచిపోయారు. దీంతో వీళ్లు.. ఆ వస్తువులను భద్రపరచి డిపో మేనేజర్‌కు అప్పగించారు. వారి నిజాయితీని మెచ్చోవాల్సిందే. ప్రజా రవాణా అనేది మన ప్రజలకు జీవనాధారం. ఇలాంటి సంఘటనలు ప్రయాణికులు, సర్వీస్ ప్రొవైడర్ల మధ్య నమ్మకాన్ని బలపరుస్తాయని ట్వీట్ ద్వారా అభినందించారు మంత్రి లోకేశ్.

## తాను చనిపోతూ నలుగురికి ప్రాణం పోసిన చిట్టితల్లి..

**దైవదర్శనానికి వెళ్లి తనువు చాలించిన చిన్నారి**

**భార్య, భర్త పరిస్థితి విషమంగా ఉండగా చిన్నారి పల్లవి మాత్రం చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యి మృతి చెందింది. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య భర్తలకు కుమార్తె పల్లవి చనిపోయిందన్న మరణవార్త చెప్పారు వైద్యులు..**

నిండు నూరేళ్లు ఆనందంగా గడపాల్సిన ఓ చిన్నారి అర్థాంతంగా తనువు చాలించింది. తాను మరణిస్తూ మరో నలుగురికి ప్రాణదానం కూడా చేసి మానవత్వాన్ని చాటుకుంది.




విజయనగరం జిల్లాలో చోటు చేసుకున్న హృదయవిదార ఘటన అందరినీ కలిచివేస్తుంది. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం మురుపాకకు చెందిన గండి వెంకటరమణ దంపతులు కార్తీకమాసం సందర్భంగా గంట్యాడ మండలం డికె పర్తిలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వరస్వామి దైవదర్శనానికి వెళ్లారు. వారితో పాటు వారి పన్నెండేళ్ల కుమార్తె పల్లవి కూడా ఉంది. అలా వెళ్లిన ఆ కుటుంబం ఉదయాన్నే స్వామివారి దర్శనం చేసుకొని బైక్ పై తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో సడన్ గా కుక్క అడ్డం వచ్చింది. దీంతో బైక్ పై ఉన్న భార్య, కుమార్తె పల్లవితో పాటు వెంకటరమణ పక్కనే ఉన్న లోయలో పడిపోయాడు. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ముగ్గురిని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. వెంటనే వైద్యులు ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించారు. అయితే భార్య, భర్త పరిస్థితి విషమంగా ఉండగా చిన్నారి పల్లవి మాత్రం చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయ్యి మృతి చెందింది. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్య భర్తలకు కుమార్తె పల్లవి చనిపోయిందన్న మరణవార్త చెప్పారు వైద్యులు. కుమార్తె మరణవార్త విన్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఓ వైపు తీవ్ర గాయాలతో కదల్లేని పరిస్థితిలో ఉన్న తల్లిదండ్రులు, మరోవైపు ప్రాణాలు విడిచిన చిన్నారి పరిస్థితి చూసిన బంధువులకు, అక్కడే ఉన్న ఆసుపత్రి సిబ్బందిని కలిచివేసింది. అయితే తీవ్ర ఆవేదనకు లోనైన వైద్యులు వెంటనే తేరుకుని చిన్నారికి బ్రెయిన్ డెడ్ అయిందని, కానీ చిన్నారి అవయవాలు మాత్రం నలుగురి ప్రాణాలను కాపాడుతుందని గమనించి వెంటనే తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నారు. వారిని కొంత ఓదార్చి, చిన్నారి అవయవాలను దానం చేయాలని అవగాహన కల్పించారు. దీంతో పుట్టెడు దుఃఖంలోనూ చిన్నారి పల్లవి అవయవదానానికి అంగీకరించారు తల్లిదండ్రులు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది జీవన్ దాన్ సభ్యులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న జీవన్ దాన్ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని పల్లవి అవయవాలు సేకరించారు. అలా సేకరించిన కళ్లు, కిడ్నీ, లివర్, లంగ్స్ సేకరించి ప్రక్రియ ప్రకారం భద్రపరిచారు. అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పల్లవి అవయవాలను విశాఖ ఏర్పాటుకు తరలించేందుకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సమన్వయంతో జీవన్ దాన్ సభ్యులకు సహకరించి అవయవాలను అంబులెన్స్ ద్వారా గ్రీన్ ఛానల్ లో విశాఖ ఎయిర్ పోర్ట్ కు తరలించారు. ఈ సందర్భంగా పల్లవి అవయవాలు వెళ్తుండగా పల్లవి అమర్ రహే అంటూ అక్కడున్న మెడికల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద నినాదాలు చేస్తూ తమ సంఘీభావం తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్టాప్పు పంపిణీ

**పాడేరు నవంబర్ 22 సూర్య న్యూస్** జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినిష్ కుమార్ చేతుల మీదగా ఇద్దరు విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్లు పంపిణీ చేసారు. ల్యాప్టాప్లను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ల స్వయం సహాయక సంఘాన్ని ప్రారంభించారు. ట్రాన్స్ జెంటర్లతో మాట్లాడుతూ ఏంపని చేస్తుంటారని అడిగి తెలుసు కున్నారు. స్వయం ఉపాధి రంగాలలో ట్రాన్స్ జెండర్లకు తగిన శిక్షణ అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. యాచన మానేసి ఉద్యోగాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ లు కె. వేణు గోపాల్, జి. దేవిడ్ రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ జవహార్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డి.డి. ఎల్. రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి మాధవి, పాడేరు తాహాశీల్దార్ వి.త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**లెజెండ్ ఆ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 22 సూర్య న్యూస్** రక్తదానం చేసి ఆ ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కండని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ పేర్కొన్నారు.



శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని ఆర్టి చిన్నపిల్లల ఆస్పత్రిలోతొమ్మిది సంవత్సరాల క్రిష్ణప్రియ కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా, అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్ బంధువులు గుంతకల్ ఆర్గనైజేషన్ సంప్రదించారు. దీంతో స్పందించిన ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్, విషయాన్ని రిటైర్డ్ ఆర్మీ మారుతి హరిప్రసాద్ కు తెలియజేసి ఓ పాజిటివ్ రక్తాన్ని సకాలంలో ఇప్పించాడు. దీంతో ఆర్ టి చిన్నపిల్లల వైద్యులు, సిబ్బంది మాట్లాడుతూ, పేషెంట్ కు ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం రక్తదాత ఓ పాజిటివ్ రిటైర్డ్ ఆర్మీ మారుతి హరిప్రసాద్ ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంకు కు వచ్చి రక్తదానం చేశాడు సకాలంలో స్పందించిన రిటైర్డ్ ఆర్మీ మారుతి హరిప్రసాద్ గారికి నిండు ఆయుష్ ఆరోగ్యం బా గుండాలని మనసు పూర్తిగా ఆస్పత్రి సిబ్బంది డాక్టర్లు, లెజెండ్ టీం కోరుకుంటు న్నామన్నారు. లెజెండ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ విలేకరులతో మాట్లాడుతూ నువ్వు ఇచ్చే రక్తం దానమైతే మరొకరికి ప్రాణం నిలబెడుతుందని కొనియాడారు. గుంతకల్లు బ్లడ్ లెజెండ్ ఆర్గనైజేషన్ ద్వారా అనేకమంది రోగులకు చుట్టుముట్టు ప్రాంతాల్లో అత్యవసర సమయాల్లో రక్తదానం చేయించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి పోయినట్లు తెలిపారు. మున్ముందుకు లెజెండ్ ఆర్గనైజేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు ప్రజల కోసం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెజెండ్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు ఆస్పత్రి సిబ్బంది పేషెంట్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ న్యాయవాదులు

## విధులు బహిష్కరించి నిరసన

ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్ తమిళనాడు రాష్ట్రంలోని సీనియర్ న్యాయవాది కన్నాని అతి కిరాతకముగా నడిరోడ్డుపై దారుణంగా హత్య చేయడం





జరిగినది. ఇందుకు నిరసనగా మరియు విశాఖపట్నంలోని మహిళ లా స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్ చేసినందుకు గాను నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందర రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నడిరోడ్డుపై హత్య చేసిన నిందితుడని విశాఖపట్నంలోని విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిపిన దోషులను కఠినంగా శిక్షించాలని అలాగే న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహారావు పసుపులేటి సత్య శ్రీనివాసరావు రాయపూడి శ్రీనివాసరావు జంగా నరసరాజు కృష్ణయ్య, ఆంజనేయులు %ఖ% శ్రీనివాసరావు రావూరి ప్రసాద్ పూల నాగరాజు దాసరి నాగేశ్వరావు కరిసే రత్న బాబు శ్రీధర్ అశోక్,శేషకుమారి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## తీసేసిన రిజర్వేషన్లను పునరుద్ధరించాలి

**కాపు వన సమారాధనను విజయవంతం చేయాలి కాపు సద్భావన సంఘం నేతలు వెల్లడి**

**కాకినాడ బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్** తమకు తొలగించిన బీసీ రిజర్వేషన్ తిరిగి పునరుద్ధరించాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం నేతలు పేర్కొన్నారు. తొలగింపు వల్ల



గడచిన సుమారు 70 ఏళ్ల కాలంలో కాపు జాతి అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ ఆదివారం కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్డులో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపంలో కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి అందులో సుమారు 36 మంది కాపు ప్రజాప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు వారు చెప్పారు. శుక్రవారం కాపు కళ్యాణ మండపంలో వారంతా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు, ఎమ్మెల్సీలకు, వివిధ పదవులు చేస్తున్న నాయకులను సన్మానించి వారికి మరింత గౌరవాన్ని పెంచే విధంగా ఈ సంవత్సరం జరిగే వన సమారాదన కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే కాపులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని పదకాలు వచ్చే విధంగా కృషి చేయాలని తమ నాయకులను కోరుతున్నామని అలాగే తాము ఏ కులానికి వ్యతిరేకం కాదని కేవలం తమకు రావాల్సిన నిధులు రిజర్వేషన్ల గురించి మాత్రమే తమ ప్రయత్నమన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటి చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే వన సమారాదన కార్యక్రమం విజయవంతం కావాలని దానికి ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాపు సద్భావన సంఘం నాయకులు బసవా ప్రభాకరరావు, చిట్నీడి శ్రీనివాస్, పేపకాయల నానాజీ, అడబాల సత్యనారాయణ, రామదేవు సీతయ్య దొర, రెడ్నం రాజా, కూరాకుల చినబాబు, మాధవరపు తిరుమలరావు, జల్లు రంగనాయకులు, జంక్షన్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు

**కొడవలూరు నవంబర్ 22 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోదూరు మండలం రాజుపాలెం సెంటర్లో కోవూరు శాసనసభ్యురాలు, టిటిడి పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా నార్త రాజుపాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీ మందపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిగారి సహకారంతో పెద్దఎత్తున జరిగిన జన్మదిన వేడుకల్లో మండల నాయకులుగారితో కలిసి పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది.ముందుగా నార్త రాజుపాలెం లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించడం జరిగింది.తరువాత గ్రామంలోని మూడు ప్రైవేటు హాస్పిటల్లో రోగులకు బ్రెడ్ ఫ్రూట్స్ అందించడం జరిగింది.తదనంతరం కేక్ కటింగ్, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమము,సుమారు 1000 మందికి పైగా అటు తరువాత పేద ప్రజలందరికీ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే వి పీ ఆర్ గారి సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ



జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్ర లో ఎన్నడూలేని మెజారిటీతో శాసనసభ్యులు గా ఎన్నికయ్యారు శాసనసభ్యులు గా ఎన్నికయిన రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారు నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూరాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను



అధిరోహించాలని కోరుకుంటూ ఆమెకు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూన్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి,కరకటి. మల్లికార్జున గరికపాటి రాజేంద్ర, పాటూరి రమేష్ బా కేతు వెంకటరమణారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి కుమార్,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైన ఎస్కేపి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని



**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళా శాల విద్యార్థిని ఎన్.ప్రమీల బీఎస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం కబడ్డీ విభాగం లో యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రదర్శన చూపించి సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపిక అయ్యింది. ఈ నెల 29 నుండి డిసెంబర్ 02 వరకు అలగప్ప యూనివర్సిటీ కరైకుడి చెన్నైలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు పాల్గొంటుంది. ఈ సందర్భంగా కాళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య మరియు కామర్స్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ పి. జనార్ధన్ శాస్త్రి ఎన్.సీ.సీ ఆఫీసర్ డాక్టర్ సి. బాలకృష్ణ ,ఫిజికల్ డైరెక్టర్ జి. సురేష్ ,అధ్యాపకులు విద్యార్థిని ఎన్. ప్రమీల ను అభినందించారు.

### యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా

## జి.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్

**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా ఎన్నుకోబడిన జి.ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ని గుంతకల్లు మైనార్టీ ముస్లిం సోదరులు బిల్వ మస్తాన్,డీజే భాష, ఆటో షరీఫ్ మరియు గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలానికి చెందిన తొండపాడు కొత్తపల్లి, బ్రాహ్మణపల్లి ,కొత్తపేట గ్రామ యాదవ బాంధవులు గుంతకల్లు పట్టణంలోని ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ నివాసమునకు వచ్చి ఆయనకి శాలువాల తో పూలహారాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంచడం జరిగినది. ఈ సందర్భంగా ఆమ్లెట్ మస్తాన్ మాట్లాడుతూ



తెలుగుదేశం పార్టీలో పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ ని గుర్తించి గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ మరియు అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ అలాగే అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ గుంతకల్లు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి వీరందరి కృషితో నాకు న్యాయం చేశారని వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మైనార్టీ సోదరులు మరియు గుత్తి మండలం తొండపాడు కొత్తపల్లి బ్రాహ్మణపల్లి కొత్తపేట గ్రామాలకు చెందిన యాదవ కుటుంబ సభ్యులు కలవడం జరిగినది.

### ప్రజల సమస్యల పరిష్కారానికి...

## అధికారులు చొరవ

**మీకోసం కార్యక్రమానికి 98 అర్జీలు**

**జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**

**పాడేరు నవంబర్ 22 సూర్య న్యూస్** ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. సమీకృత



గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏపిఓవి.అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్తో కలిసి 98 అర్జీలను స్వకరించారు.రహదారులు నిర్మాణాలు, తాగునీటి సదుపాయాలు, ఉపాధి అవకాశాలుకోసం, భూముల పట్టాలు, రేషన్ డిపోలు ఏర్పాటు కోసం వినతులు అందాయి. పాడేరు మండలం గుడివాడ కాలనీకి చెందిన బి.పి. సింహాచలం తన సాగు భూమికి పట్టా మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం తీగల మెట్ట గ్రామానికి చెందిన అమర్ రంజిత్ ఉపాధి అవకాశం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. అనంతగిరి మండలం బొర్రా పంచాయతీ పూలుగూడ గ్రామస్తుడు ఓ. పరమేశ్వరరావు, ఎస్. కోటేశ్వరరావు తదితరులు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. హుకుంపేట మండలం పాత కోట పంచాయతీ పి. చింతలూరు ఎంపిపి పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని పాఠశాల విద్యార్థులు, తలిదండ్రులు వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం బూర్జ ఎంపిటిసి మజ్జి హరి జాకర వలస నుండి ఎగ సల్తాంగి మీదగా పాంటరిపాడు వరకు రోడ్డు నిర్మించాలని కోరారు. కొయ్యూరు మండలం బూదరాళ్ల సర్పంచ్ ఎస్. ముత్యాలమ్మ పిట్టలపాడు, వంత మర్రి గ్రామాల మధ్య కల్వర్టు నిర్మించాలని కోరారు. కొయ్యూరు మండలం గుమ్మ రేవుల పంచాయతీ కాకనూరు, కొల్లూరుకోట, బోరుకులు గొంది, నేలజర్తి గ్రామాలకు ప్రత్యేకంగా రేషన్ డిపో ఏర్పాటు చేయాలని కోడా బొంబుబాబు, తదితరులు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. పద్మలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ బాషా, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ లు కె. వేణు గోపాల్, జి.దేవిడ్ రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జి డిడి. ఎల్. రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి మాధవి, పాడేరు తాహాశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరం

**ఎమ్మిగనూరు టౌన్ సీఐ శ్రీనివాసులు**

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 22 సూర్య న్యూస్** మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని టౌన్ సిఐ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక మాచాని మెమొరీ హాల్ దగ్గర టౌన్ సీఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు




నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపితే చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కాగితాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అన్నిటి కంటే ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రక్షణ కవచమైన హెల్మెట్ విధిగా ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు.వాహనదారులు తప్పకుండా రోడ్డు రవాణా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు.సరైన ధ్రువ పత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించి వాహనదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు లబ్ధికి ఎన్‌పిసిఐ లింక్

## తప్పనిసరి - హొలగుంద మేజర్

**గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద నవంబర్ 22సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందే అన్ని సంక్షేమ పథకాలు నేరుగా తమ బ్యాంక్ అకౌంట్ నందు జమ చేయడానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ బ్యాంక్ అకౌంట్ కి ఎన్ పి సి ఐ లింక్ చేసుకోవాలని హొలగుంద మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్పీసీఐ లింకు లేనిచో ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్ నందు



జమ చేయబడవని అన్నారు.కావున 18 సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బ్యాంక్ అకౌంట్ కు ఎన్పీసీఐ లింకు చేసుకోవాలన్నారు. దీనికోసం బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత బ్యాంకు అధికారులను కావాలన్నారు. బ్యాంక్ అకౌంట్ లేనివారు మీ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి అకౌంట్ ఓపెన్ చేసుకొని కొత్త అకౌంట్ కి ఎన్పీసీఐ లింకు చేసుకోవాలన్నారు.

## విడవలూరు కొడవలూరు ఎస్టీ కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

**విడవలూరు నవంబర్ 22 సూర్య న్యూస్ :**

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం, విడవలూరు మండలం పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఎస్టి కాలనీ నందు సందర్శించి వారికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల సమక్షంలో విచారించారు ముఖ్యంగా ఎస్టీ కాలనీ నందు 28 మంది పిల్లలకు కనీసం ఆధార్ కార్డు కూడా లేని దుస్థితిని గమనించారు కొన్ని కుటుంబాలకు రేషన్ కార్డులు కొరత ఉందని , తమ కాలనీలో కనీసం త్రాగునీటికి కూడా ఇబ్బంది పడుతున్నామని, త్రాగునీటి మాట అటుంచితే అవసరాలకు వాడుకునే నీరు కూడా ప్రక్కన పారుతున్న కాలువ నుండి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉందని రెవిన్యూ అధికారులు ఏదైనా సమస్య ఉందని వారి దగ్గరికి వెళితే ఆధార్ కార్డులు రేషన్ కార్డులు అడుగుతున్నారని అవి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని , మాకు పక్కా గృహాలు కల్పించాలంటూ బాధను కలెక్టర్కు విన్నవించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఎస్టి కాలనీ నందు అన్ని



సమస్యల కంటే ముందు వారికి ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణ ప్రకారం వారికి పక్కా గృహాలను ఏర్పాటు చేస్తామని, పక్కా గృహాలకు గాను భూమికి సంబంధించి ఎమ్మార్వో గారితో సంభాషించారని, త్రాగునీటి సమస్యను వెంటనే తీర్చేందుకు ప్రభుత్వం



ప్రయత్నిస్తుందని అదేవిధంగా ఈ కాలనీ నందు అన్ని సమస్యలను మూడు నాలుగు నెలల లోపల పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు.

సూర్య

శనివారం 23 నవంబర్, 2024

# ఆటోమాటిక్ వెదర్ స్టేషన్ పరిశీలన

**తాళ్ళపూడి నవంబర్ 21 సూర్య న్యూస్ :** ప్రతీ సంవత్సరం జిల్లాలోని వివిధ వర్షాన్ని ,ఉష్ణోగ్రత, గాలి తీవ్రత లను లెక్కించే మిషన్ల ను పరిశీలించుటకు ఇంజినీర్లు వస్తూ



ఉంటారు. సంబంధిత ఇంజినీర్ పలివెల అర్జున్ తాళ్లపూడి మండలం లోని తాడిపూడి ఎత్తి పోతల పథకం పైన ఉన్న రివర్ రైన్ గేజ్ మరియు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ లో ఉన్న స్టేషన్ లను పరిశీలించారు ఇన్చార్జి గా ఉన్న ఏ.యస్. ఓ జో డా ల వెంకట్ మాట్లాడుతూ మండలం లో మొత్తం 3 ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఉన్నాయి అని అన్నియు బాగానే పని చేస్తున్నాయి అని ఇంజినీర్లతో ప్రతీ సీజన్ లో తనిఖీ చేయిస్తాం అని స్టేషన్ల సూపర్ వైజర్ మరియు ఏ.యస్. ఓ జో డా ల వెంకట్ అన్నారు ఇంజనీర్ అర్జున్ మాట్లాడుతూ గేజ్ లో ఉన్న సెన్సార్లు, కేబుల్ లను మార్చి సైట్ వర్క్ చేసేలా చూస్తాం అని ఈ స్టేషన్ వలన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారం తెలుసుకోవచ్చు అని అన్నారు వీరి వెంట రైతు గన్నిన సత్తిబాబు, ఎలక్ట్రికల్ ఇంజినీర్ జి.శ్రీనివాస రావు పాల్గొన్నారు .

### ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న

# పామిడి నాయకులు

**పామిడి నవంబర్ 22 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తానని చెప్పిన దానికి అనుగుణంగా అనంతపురం జిల్లా



రాయదుర్గం నియోజకవర్గం ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ఎంపికైన విషయం అందరికీ తెలిసినదే అందులో భాగంగానే శుక్రవారం పూల నాగరాజు ప్రమాణ స్వీకారానికి పామిడి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడితే కచ్చితంగా చంద్రబాబునాయుడు దృష్టిలో వారికి స్థానం ఉంటుంది ఎందుకంటే పూల నాగరాజు అనే వ్యక్తి ఎవరు ఊహించకుండా ఎవరికి ఎక్కడ మనుషులు పెంచకుండా పార్టీలో తమ పని చేసుకుంటూ పోతున్నందుకు ఈరోజు చంద్రబాబు న్యాయం చేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ,మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా,కత్రిమల ప్రభాకర్ చౌదరి,జింకల సంజీవ ,నల్లబోతుల శ్రీనివాసులు, హమాలీ గోపాల్ ,సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

### రైతుల బాధలు గమనించి దొంగల బెడద నుంచి

# రైతులను కాపాడండి

**ఏసీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సాకే గోవింద్**

**పామిడి నవంబర్ 22 సూర్య న్యూస్ :** రైతులు అందరు బాగుండాలని అప్పు సప్పుచేసి అందరికీ అన్నం పెట్టే అన్నదాతకు ఈ మధ్యకాలంలో దొంగలు నుంచి రైతులను



కాపాడాలని శుక్రవారం ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యుడు సాకే గోవింద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సాకే గోవింద్ మాట్లాడుతూ పామిడి పరిసర ప్రాంతాలలో కొంతమంది మోటర్లు పైపులు స్టార్టర్ బాక్సులు ఇలా రైతులు ఉపయోగపడే డ్రిప్పులు పైపులు పదార్థాలను పొలాలలో దొంగలు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ట్రాన్స్ఫార్మర్లు రాత్రికి రాత్రి ఎత్తుకెళ్లి రైతులను ఇబ్బందులకు గురవుతున్నారు. ఎందుకంటే చాలామంది మోటర్లు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఒక్కొక్క మోటార్ ఖరీదు 40 వేల రూపాయలు చేసే మోటార్లు దొంగల 15 వేల 20 వేల రూపాయలు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.తీరా పంట చేతికొచ్చే సమయంలో మోటార్ లేకపోతే రైతు తీవ్ర ఇబ్బందులు పడి అప్పులు చేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి ఇప్పటికైనా ఇలాంటి వారిపై ప్రత్యేక తీసుకొని రైతులను కాపాడాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ కు తెలియజేశారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై

# చట్టపరంగా కఠిన చర్యలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీ





టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలీ లైన్ లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 16 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. అదే విధంగా 11 వాహనాలకు 2400/- రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇద్దరు బెల్ట్ షాపు నిర్వాహకుల నుండి సుమారుగా 14,000/- ల రూపాయల మద్యం బాటిలను సీజ్ చేయడం జరిగింది. అనంతరం కూలీ లైన్ కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా, జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ల్యాండ్ మార్క్ చేసినా తగ్గేదే లేదు...?

### నోటీసులు ఇచ్చిన తగ్గేదే లేదు...?

**రెవిన్యూ అధికార్లు మాకు మద్దతు ఉన్నంత వరకు మమల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు: గిరిజనేతరులు ... సూర్య న్యూస్ దినపత్రిక ప్రత్యేక కథనం 2**

**పాడేరు నవంబర్ 22 సూర్య న్యూస్:** అల్లూరి జిల్లా పాడేరు మండలం చింతల వీధి ఎన్ హెచ్ 516ఇ కి ఆనుకొని ఉన్నా ప్రభుత్వ భూముల కబ్జాలు రోజు రోజుకు ఎక్కువయ్యింది. దీనికి పంచాయతీ అధికార్లు, మండల రెవిన్యూ అధికార్లు కుమ్మక్కై గిరిజనేతరులతో చేతులు కలిపి భూ దందలకు తెర తీశారు. లేని దానికి ఉన్నట్లు రికార్డులు సృష్టించారు.అధిక మొత్తంలో సొమ్ము చేసుకొన్నారు. మరో మండలరెవిన్యూ అధికారైతే వ్యాపార సముదాయాలు నిర్మాణాలు నిర్మించే క్రమంలో వారితో నీకొక దుకాణం నాకొక దుకాణం ఆ అని సెటిల్ చేసుకోవడం విడ్డూరంగా ఉంది. పంచాయతీ, రెవిన్యూ అధికార్లు కుమ్మక్కై చింతల వీధి ఎన్ హెచ్ 516ఇ లో కోట్లు కుమ్మరించరణడంలో ఏ మాత్రం సందేహమే లేదనీ చెప్పవచ్చు. పూర్వం నుండి సాగు చేస్తున్న కొద్దిపాటి భూములు ఉన్న రైతులకు భయభ్రాంతులకు గురి చేసి ఇది ప్రభుత్వ భూమి అని బెదిరిస్తూ లాక్కొని దొంగ రికార్డులు క్రియేట్ చేసి మరి అమ్మేసిన పరిస్థితి... అంతే కాదు దొంగ దొరకుండ కొంత మంది గిరిజన మహిళలకు ఒక సెంటునరా ఎల్ పి సి ఇచ్చి అదే ప్రభుత్వ భూమినీ 5సెంట్లు కబ్జా చేసి బినామీ పేర్లతో గిరిజనేతరులకు దారాదత్తం చేసినా దాఖలాలు ఉన్నాయి.దీని మీద పలు గిరిజన సంఘాల నాయకులు కొంతమందికి భూ అక్రమ నిర్మాణాలను జిల్లా కలెక్టర్, జె సి, పీవో తదితర అధికారులకు 15 రోజుల క్రితం స్పందనలో ఫిర్యాదు చేశారు.దీంతో స్వయానా జాయింట్ కలెక్టర్ రంగంలో దిగి సమగ్రమైన సర్వే నిర్వహించి ఆక్రమణ దారులు నుండి ప్రభుత్వ భూమినీ గుర్తించి ల్యాండ్ మార్క్ వేసి దుకాణాదారులకు 15 రోజుల వ్యవధిలో కాలిచేయాలని నోటీసులు ఇచ్చారు. దాని మీద జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ (ఐ ఎ ఎస్) వారు ప్రెస్ మీట్ లో విలేకరుల సాక్షిగా 15రోజుల వ్యవధిలో కాలిచేపిస్తామని చెప్పారు . దీంతో యావత్ గిరిజన జాతి సంతోషం వ్యక్తపరిచారు. ఇంతలో రాజకీయ నాయకుల ఒత్తిడో...? లేక పంచాయతీ అధికార్లు, మండల రెవిన్యూ అధికారులు జాయింట్ కలెక్టర్ (ఐ ఎ ఎస్) వారికి ఏమని నూరి పోసారో తెలియదు కాని ఒక నెల కావస్తున్న ఇప్పటి వరకు దాని మీద చర్యలు తీసుకోలేదు.. అంటే దాని అర్థం...

**ల్యాండ్ మార్క్ చేసినా తగ్గేదే లేదు....?**






**నోటీసులు ఇచ్చిన తగ్గేదే లేదు...?**

రెవిన్యూ అధికార్లు మాకు మద్దతు ఉన్నంత వరకు మమల్ని ఎవ్వరూ ఏమీ చేయలేరు అని గిరిజనేతరులదిమా దీంతో ఇక్కడ ఉన్నా అధికారులు ఏజెన్సీలోని భూ కబ్జా దారులకు మరియు గిరిజనేతరులకు అముడుపోయారు అని గిరిజన ప్రజాలు చర్చించుకోవటం సంచలనంగా మారింది.ఈ అక్రమ నిర్మాణాల వల్ల గిరిజన ప్రజలకు చాల నష్టం జరుగుతుందని తెలిసిన ఈ అమాయకపు గిరిజనులను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దింతో అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రజలకు అధికారులు న్యాయం చేయటంలో పూర్తిగా విఫలం అయ్యరని తేటతెల్లం అయింది.జాయింట్ కలెక్టర్ , సబ్ కలెక్టర్ ఆ అక్రమిత ప్రభుత్వ భూములను పరిశీలించిన తర్వతనే అక్కడ అక్రమ కట్టడాలు ఇంకా ఎక్కువ అవుతున్నాయి అంటే గిరిజన ప్రాంతాలలో అధికారుల పని తీరు ఎలా ఉందొ క్షుణ్ణంగా తెలుసుకోవచ్చని పలువురు మెదవ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలోని భూ కబ్జా దారులకు మరియు గిరిజనేతరులకు కొంత మంది రెవిన్యూ అధికారులు కొమ్ముకాయటం వల్లే గిరిజనులకు సరైన న్యాయం దొరకాటం లేదుని నిపుణులు చెప్పుతున్నారు.ప్రభుత్వ భూములను పరిరక్షణ చేస్తూ, భూకబ్జాలను అరికట్టాలని, మరియు అక్రమ నిర్మాణాల తొలగింపు నోటీసుల వారికే పరిమితం చేసిన అధికారులపై చర్యలు తీసుకోని, ఏజెన్సీ ప్రజాలకు ప్రభుత్వం పైనా, అధికారుల పై నమ్మకం కలిగేలా చూడాలని పలువురు గిరిజనులు కోరుతున్నారు. కాగా జిల్లా కలెక్టర్, జెసి పీవో, సబ్ -కలెక్టర్ లకు గిరిజనుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే స్పందించి ల్యాండ్ మార్క్ చేసినా, నోటీసులు ఇచ్చిన వాటిని స్వాధీన పరచుకుని ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు గిరిజనులు, గిరిజన సంఘా నాయకులు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటారో లేదో వేచిఉండాల్సిదే..

### హైదరాబాద్ నృత్య పోటీలో...

# ప్రతిభ చాటిన గోరంట్ల బాలికలు

**గోరంట్ల నవంబర్ 22 సూర్య న్యూస్ :** హైదరాబాద్ లోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన నృత్య పోటీలో పట్టణంలోని




ఎస్.ఎస్ కూచిపూడి నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న ఏడుగురు బాలికలు తమ ప్రతిభ చాటి త్రిపురి బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు. 7వ కార్తీక మాస నృత్య మహోత్సవంలో భాగంగా ఇటీవల హైదరాబాద్లో శ్రీపొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయంలో నృత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 333మంది నృత్య కళాకారిణులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పట్టణంలోని శశికళా సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్.ఎస్ కూచిపూడి నృత్యాలయంలో శిక్షణ పొందుతున్న కెంపుల హర్షిత, కొర్నిపల్లి పావని, బేరి శర్వాణి, కీర్తిక రెడ్డి, గంగన్న గారి యశిక, కురబ ఉజ్వల, పి.జోషితలు కూచిపూడి నృత్యం అందరినీ ఆకటునేలా ప్రదర్శించారు. దీంతో త్రిపుర బుక్ ఆఫ్ రికార్డులో చోటుదక్కించుకున్నారు. అదే విధంగా ప్రతిభ చాటిన నృత్య బాలికలకు సరస్వతి విగ్రహాన్ని బహూకరిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా నృత్య కళాకారిణి శశికళ సోమశేఖర్కు శాలువ ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా.. సెప్టంబర్లో జరిగిన కాణిపాకం బ్రహ్మోత్సవాల్లో ఈ బాలికలు ప్రతిభ కనబర్చి జ్ఞాపికలు అందుకున్న విషయం తెలిసిందే.

### మండలానికో మిని స్టేడియం

# ఏర్పాటు చేయండి

**యువత పెడ త్రోవ పట్టకుండా వుండాలంటే క్రీడా రంగాన్ని ప్రోత్సహించాల్సిన వుంది**

**గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి**

**ప్రతి మండలంలో ఒక మిని స్టేడియం నిర్మించండి**

**శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు నవంబర్ 22 సూర్య న్యూస్ :** విడవలూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా వున్న మిని స్టేడియం నిర్మాణాన్నిత్వరతగతిన పూర్తి చేయాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిశాసనసభ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 లో చంద్రబాబు



నాయుడు పాలనలో మిని స్టేడియం నిర్మాణం మొదలు పెట్టి 75 శాతం పనులు పూర్తయినా గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పెం డింగ్లో పడిందన్నారు. తీర ప్రాంత మత్స్యకార గ్రామాలలో యువతరానికి క్రీడలపై ఆసక్తి ఎక్కువని వారికి సరైన శిక్షణ మరియు సౌకర్యాలు లేక క్రీడా రంగంలో రాణించలేక పోతున్నారన్నారు. యువత పెడ త్రోవ పట్టకుండా వుండాలంటే క్రీడా రంగాన్ని ప్రోత్సహించాల్సిన వుందన్న విషయాన్ని ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంత పాఠశాలలో క్రీడా పరికరాలు మరియు వ్యాయామ ఉపాధ్యాయుల కొరత వుందని వీలైనంత త్వరగా ఆ సమస్యను అధిగమించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఒక మిని స్టేడియం నిర్మించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పేట ప్రాంతంలో ఉచిత ఇసుక పేదవాడి చెంతకి ఎప్పటికి చేరేను..!

**ప్రభుత్వ ఉచిత ఇసుక పక్కదారి చోద్యం చూస్తున్న అధికారులు**


**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్22 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికల విధి నిర్వహణలో తలమునకలౌతున్నారు.ఇదే అదును గా ఇసుక మాఫియారాయులు యద్దేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఉచిత ఇసుక పథకాని పక్కదారి పట్టిస్తున్నారు.ప్రభుత్వ నిభందనల ప్రకారం ఉచిత ఇసుక అవసరమైన వారు ప్రభుత్వ కార్యాలయంలో వారి పేరు, జిపిఆర్.యస్ గల ట్రాక్టర్ యొక్క నెంబర్ ని ఎక్కడ నుండి ఎక్కడికి తరలిస్తున్నారో సంబంధిత వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంది.కాని వీటన్నింటికి విరుద్ధంగా ఇసుక మాఫియా రాయులు ట్రాక్టర్ కే పూర్తి స్థాయి కాగితాలు ఫోర్స్ లోనే ఉండవు.జిపిఆర్.యస్ ట్రాక్టర్ కే ఉండదు. ఇప్పటికే ప్రభుత్వం ఉచిత ఇసుక కోసం ఇందుగపల్లి, ఆళ్ళూరుపాడు ఇసుక రీచ్ లను ఏర్పాటు చేయటం జరిగింది.కాని ప్రభుత్వ నిబంధనలకు సమాంతరంగా ఇసుక మాఫియా రాయులు జగ్గయ్యపేట ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రానికి ఆనుకొని ఉన్న శివారు గ్రామాల నుండే ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాలేరు,మున్నేరు వాగులో



ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసుకొన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుకను ఎవ్వరికి తెలియని ప్రాంతంలో ఇసుకను స్టాక్ చేసుకొని,ఆ ఇసుకను పక్క రాష్ట్రానికి తరలిస్తూన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఇసుక మాఫియా రాయులకు మద్దతు తెలియజేసిన ట్లుందని, అందుకే ఇసుక మాఫియా రాయులు ఇష్టానుసారంగా ఇసుకను రీచ్ ల నుండి తోడుతున్నారని ప్రజల నుండి బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం ఇసుకను స్టాక్ చేసి ఇసుకను కొనుగోలు చేయిస్తే రేటు ఎక్కువగా ఉండటమే కాకుండా, రాష్ట్రం తరలి వెళ్ళి కార్మికులకు పనులు లేవనే ఆరోపణలు ఉన్నాయి.ప్రస్తుత ప్రభుత్వం ప్రజలందరికీ ఇండ్లు నిర్మించుకోవాలని ఉచిత ఇసుకను అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నిర్ణయాన్ని సైతం జగ్గయ్యపేట ప్రాంతంలో తుంగలో తొక్కి ఉచిత ఇసుక పథకానికి కొందరు తూట్లు పొడుస్తున్నారు ఇప్పటికైన ఉచిత ఇసుక పథకానికి పక్కదారి పట్టకుండా,చోద్యం చూస్తున్న సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకొని పేద ప్రజల ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుకను అందించాలని ప్రజలు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## నూతన ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు కి శుభాకాంక్షలు తెలిపిన
# బుక్కరాయసముద్రం మన్నేరి కొండమ్మ,పరమేష్



**బుక్కరాయసముద్రం నవంబర్ 22 సూర్య న్యూస్** అనంతపురం ఆర్టీసీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన సందర్భంగా పూల నాగరాజుని కలసిన బుక్కరాయసముద్రం మండలం గాంధీనగర్ చెందిన మన్నేరి కొండమ్మ మరియు పరమేష్ అదేవిధంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువాలతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా కొండమ్మ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత పదవులు స్వీకరించాలని మనసారా కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## నువ్వు ఇచ్చే రక్త దానం....
# ప్రాణదానంతో సమానం

**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** మనిషి శరీరంలో రక్తం ఎంతో ప్రధానమైనది. శరీరంలో సరిపడినంత రక్తం ఉంటేనే మనిషి ఆరోగ్యంగా జీవించగలడు. యాక్సిడెంట్లు



జరిగిన సమయంలో లేదా కొన్ని శస్త్ర చికిత్సల సమయంలో ఇతరులకు రక్తదానం చేయాల్సిన అవసరం వస్తుంది. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయ లేరు, కాబట్టి ఒక మనిషి నుంచి సేకరించాల్సిందే. అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానంగా పోలుస్తారు. మీరు ఇచ్చే రక్తం మరొకరికి ఆయుష్షును పెంచుతుంది.గుంతకల్లు పట్టణములోని ఆర్ టి హాస్పిటల్ నందు తొమ్మిది సంవత్సరాల కృష్ణ ప్రియ అనే పాప కు ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ వ్యవస్థాపకులు రంజాన్ ని సంప్రదించగా రక్తదాత ఓ పాజిటివ్ రిటైర్డ్ ఆర్మీ జవాన్ మారుతి హరిప్రసాద్ కి ఒకే ఒక్క సమాచారం ఇవ్వగా అతను స్పందించి వెంటనే గోపి బ్లడ్ బ్యాంకు కు చేరుకొని రక్తదానం చేశాడు. ఇలా సకాలంలో స్పందించిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ మారుతి హరిప్రసాద్ కి ఇలాంటి రక్తదానాలు ఎన్నో చేయాలని అతనికి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలని మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున జవాన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాల్మీకి వనభోజన కార్యక్రమాన్ని
# జయప్రదం చేయండి


: కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ నవంబర్ 22 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీవిబిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన జరిగే బోయ వాల్మీకి కార్తికమాస వనభోజన మహాఉత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని కప్పట్రాళ్ల మల్లికార్జున కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎంతో విశిష్టమైన మాసం కార్తీకమాసం కావున వాల్మీకి సహోదరల సలహా సహకారంతో ఆలూరులో వాల్మీకి వన భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా భావిస్తున్నామని వాల్మీకి/బోయ కుటుంబ సభ్యులు సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని కార్తీక వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల వాహనాన్ని
# జండా ఊపి ప్రారంభించిన తాసిల్దార్ శిరీష

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్** సుజాతనగర్, మండల తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శిరీష ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు



వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు మూడు రోజుల పాటు మండలంలో ప్రజా పథకాలపై కళాకారుల ప్రచారం చేస్తారని తెలిపారు 500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి పథకాలతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా విజయాలుగా తీసుకెళ్లనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో హోమం

**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** సంకల్ప సిద్ది లక్ష్మీనారాయణ స్వామిఆలయంలోహోమంనిర్వహించారు.చుంచు రామకృష్ణ మరియు చుంచు సుగుణ



దంపతులు కుమారులు హరికృష్ణ సుప్రదీప్ కోడలు నందిని దేవస్థానంలో పూజలు నిర్వహించి హోమం చేయడం జరిగినది. అర్చకులు చెన్నకేశవ స్వామి, నంద కిషోర్ స్వామి ,రాకేష్ స్వామి మరియు ఆలయ ధర్మకర్త దంపతుల పర్యవేక్షణ జరిగినది. అనంతరం హోమంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి చిత్రపటాలు స్థల చరిత్ర శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ హోమం చేయడం వలన కలిగే ప్రతిఫలం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారు సుఖ సంతోషాల్ని సకల సంపదలని ఇష్టకామ్యాల్ని మనోవిస్తాల్ని అనుగ్రహించే దైవం లక్ష్మీనారాయణ స్వామి కృప కటాక్షం పొందుతారు. గోవింద మానస సరోవర రాజహంసైన లక్ష్మీదేవి నారాయణతో కూడి గోచరమయ్యే లక్ష్మీనారాయణ వైభవ దర్శనం భక్తులకు ఒక వరం దేవస్థానం నందు హోమాలు, నిత్య కళ్యాణాలు, యాగాలు ,అభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ప్రతినిత్యం దేవస్థానం నందు నిర్వహించబడతాయి.నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది. నందకిషోర్ స్వామి మాట్లాడుతూ.... డిసెంబర్ 16 నుండి జనవరి 14 వరకు ధనుర్మాసం ప్రత్యేక పూజలు నిర్వహించబడుననీ కావున ప్రతి ఒక్క భక్తులు దేవస్థానం నందు పూజలో పాల్గొనే భక్తులు వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. జనవరి 10 వ తేదీ ముక్కోటి వైకుంఠ ఏకాదశి చాలా చాలా చారిత్రాత్మకంగా ప్రత్యేకంగా దేవస్థానం నందు జరుగుననిప్రతి ఒక్కరు దేవస్థానానికి వచ్చి స్వామి అమ్మవారి ఆశీస్సులు పొందగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో తలారి పరశురాముడు ,శకుంతలమ్మ, శివరత్న ,మురళి ,హనుమంతు, గోవిందమ్మ ,భక్తులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## నదుల అనుసంధానంపై రాయలసీమ ప్రజాసంఘాల...
# అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి

**కృష్ణా జలాల సద్వినియోగానికి రాయలసీమ ప్రాజెక్టుల అసంపూర్ణ మౌలిక నిర్మాణాలను పూర్తి చెయ్యడానికి అంత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలి**

**జలసంరక్షతో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక రాయలసీమ పర్యావరణ పరిరక్షణ కమీషన్ ఏర్పాటు చేయాలి**

**ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి**

**నంద్యాల నవంబర్ 22 సూర్య న్యూస్** గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించి నదుల అనుసంధానం ద్వారా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి ప్రకటనను ఆహ్వానిస్తూ రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధిపై కొన్ని కీలక అంశాలను పొందుపరుస్తూ చంద్రబాబునాయుడు గారికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి లేఖ వ్రాసారు. ఈ సందర్భంగా శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ గోదావరి నదీ జలాలను పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా కృష్ణా నదికి, అక్కడి నుంచి వైకుంఠపురం బ్యారేజికి మళ్ళించడం ద్వారా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరందించాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని స్వాగతిస్తున్నామని బొజ్జా తెలిపారు. 815 టీయంసి లకు పైగా కృష్ణా జలాలు సముద్రంలో చేరుతున్నాయని ముఖ్యమంత్రి ఆవేదనతో చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, ఈ పరిస్థితికి కారణమైన రాయలసీమ సాగునీటి నిర్మాణాల దుస్తితిని ఆయన వివరించారు. అసంపూర్ణంగా ఉన్న రాయలసీమ సాగునీటి నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి పూర్తిచేసి రాయలసీమ హక్కుగా ఉన్న కృష్ణా జలాలను వినియోగించుకునే పరిస్థితిని కల్పించాలని కోరారు.కృష్ణా జలాల నీటి లభ్యత వున్నప్పటికీ రాష్ట్ర విభజన చట్టంలో అనుమతించిన తెలుగుగంగ, గాలేరు – నగరి, హంద్రీ – నీవా, వెలుగొండ ప్రాజెక్టుల మౌలిక నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటం వలన మరియు శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను సక్రమంగా అమలు పరచకపోవడం వల్ల ఆయకట్టుకు నీరందని పరిస్థితిపై దృష్టి కేంద్రీకరించాలని కోరారు.నాగార్జున సాగర్ దిగువ నుండి ప్రకాశం బ్యారేజి వరకు కృష్ణా డెల్టాకు చట్టబద్దంగా లభించే 101 టీఎంసీ ల నీటిని కృష్ణా డెల్టా వినియోగించుకోకపోవడం వలన ఒకవైపు ఈ జలాలు వృధాగా సముద్రం పాలవుతుంటే మరొకవైపు ఇదే కృష్ణా డెల్టా పరిరక్షణ కోసం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తరలించడం వలన శ్రీశైలం రిజర్వాయర్ పై ఒత్తిడి పెరగడంతో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల ఆయకట్టుకు సాగునీరు లభించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని అధిగమించాల్సిన అవసరం వుందని లేఖలో స్పష్టం చేశారు. దుమ్ముగూడెం – నాగార్జునసాగర్ టైల్పాండ్ ద్వారా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టుకు అందించేలాగా రాష్ట్ర విభజన చట్టంలో



పేర్కొన్నప్పటికీ, దానికి బదులుగా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్ళించే కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వం, గోదావరి జలాలను నాగార్జునసాగర్ లో నిలువ ఉంచి సాగర్ ఆయకట్టుకు నీరు అందించాలని తద్వారా శ్రీశైలం రిజర్వాయర్ ను పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల వినియోగించేలాగా ప్రణాళిక చేపట్టాలని కోరారు. రాయల సీమలో సాంప్రదాయక సాగునీటి వనరులైన చెరువుల పరిరక్షణ చేపడుతూనే పెన్నా, దాని ఉపనదుల పునరుజ్జీవం కోసం ప్రత్యేక రాయలసీమ పర్యావరణ పరిరక్షణ కమీషన్ ఏర్పాటు చేయాలి.ప్రతి ఎకరాకు నీరు అందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధించి, సంపద సృష్టించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టే దశలో రాయలసీమ రాయలసీమ ప్రజా సంఘాల సూచనలు, అభిప్రాయాలను వెల్లడించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుమతి ఇవ్వాలని బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందలను తెలుగుదేశం
# కూటమి ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

**పాడేరు నవంబర్ 22 సూర్య న్యూస్** ఆధానీని, అధికార్లను వెంటనే అరెస్టు చేయాలి.విశాఖ డేట సెంటర్ ను ప్రభుత్వమే నిర్వహించాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్




ఒప్పందని వెంటనే రద్దు చేయాలని సి.పి.ఎం పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా కార్యదర్శి పి అప్పల నర్స రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతి నీ మంజూరు చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తాం అని నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు జగన్ రాష్ట్ర క్యాబినెట్ 2022 డిసెంబర్ 13 న ప్రకటించారు.అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఎర్రవరం,పెద్దకోట, గుజ్జెలీ,చిత్తంపాడు, రైవాడ తో పాటు పార్వతీపురం మన్యం జిల్లాలో ఏజెన్సీప్రాంతాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కు అదానీ కు నాటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి ఇచ్చాయి. ప్రతి ప్రాజెక్ట్ లో లాయర్ డ్యాం,అపర్ డ్యాం నిర్మానికి సుమారు సుమారు 5వేల ఎకరాల అటవీ భూమిని కేటాయించారు. అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతి లాన్ని కూడ అక్రమం,అవినీతి జరిగిందని నాడు వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశాం. కానీ నాటి రాష్ట్ర ప్రభుత్వం వాటిని రద్దు చేయలేదు. నేడు అంత్జాతీయ న్యాయ స్థానం లో అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందం అక్రమ పద్ధతి లో జరిగిందని కేసు నమోదైంది.విద్యుత్ ఒప్పందాల్లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికారులకు అదాని 1700 కోట్లకు పైగా అధికారులకు లంచాలు ఎరవేసి చీకటి వెలుగులోకి వచ్చింది .మరో పక్క ఆదివాసీ చట్టాలను,హక్కులతో పాటు అటవీ హక్కులను త్రుంగలో తొక్కి అడ్డగోలుగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతి మంజూరు చేశారు. విశాఖ పట్నం లో అదానీ డేట సెంటర్ కేటాయింపు ను కూడా రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి. దేశ వ్యాప్తంగా సుమారు 2029 కోట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లో పెద్దలకు లంచం ఇచ్చి అక్రమ ఒప్పందం కుదుర్చుకున్నారు.అవినీతి కి పాల్పడిన రాజకీయ నాయకులు, అధికారులను వెంటనే అరెస్టు చేయాలని సి.పి.ఎం పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందరరావు, పాలికి లక్కు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో...
# ఆగని శిశు మరణాలు


**పాడేరు నవంబర్ 22 సూర్య న్యూస్ :** హుకుంపేట మండలంలోని ఆగని శిశు మరణాలు, చిన్నారుల మరణాలపై జిల్లా ఆరోగ్యశాఖ వైద్యాధికారులు దృష్టి సారించాలని మరణాలు సంభవించకుండా అదుపు చేయాలని పిల్లలు తల్లిదండ్రులు కోరుతున్నారు. మండల కేంద్రంలోని కూతవీటి దూరంలో ఉన్న గడుగుపల్లి గ్రామంలో రెండున్నర సంవత్సరాల పాప శుక్రవారం మరణించింది. తరచుగా చిన్నారులు మరణాలు జరుగుతుండడం తో తల్లడిల్లి పోతున్న పిల్లల తల్లిదం డ్రులు రోజురోజుకి పిల్లలు మరణాలతో కన్న తల్లిదండ్రులకు గుండె కోత మిగులుతునే ఉంది. అంతు చిక్కని వ్యాధులతో చిన్నపిల్లలు పిట్టల రాలిపోతున్నరు. హుకుంపేట మండలం



లోని తాడిపుట్టు పంచాయితీ. గడుగుపల్లి గ్రామంలో మహేష్ నాయుడు శాంతి కుమారి తల్లిదండ్రులకు పుట్టిన మూడో సంతనం పాప రెండున్నర నెలలు ఒక్క రోజే జ్వరం, ఊపిరి పడక శుక్రవారం 9 గంటల సమయంలో మరణించిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. అందరితో పాటు ఆడుతూనే బాగానే ఉంటూ పడుకోబెడుతున్న సమయంలోనే అవస్థకు గురై మరణించినట్లు వారు గుర్తించడం జరిగిందని వాపోయారు. చిట్టి తల్లి అని లేపే సరికి కానరాన్ని లోకానికి చేరిందంటూ కన్నీరు మున్నీరుగా విలపించారు. గత మూడు నాలుగు ఏళ్ల నుంచి సుమారు పదిమంది మరణించినట్లు ఆ గ్రామస్తులు చెబుతున్నారు. అదే కాకుండా గడుగుపల్లి గ్రామ పరిధిలోని ఆరుగురు మరణించినట్లు ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోనే మూడు నెలలు నుంచి 3 సంవత్సరాల మధ్యలో వయసులో పిల్లలు మరణాలు సంభవిస్తున్నాడంతో గ్రామ ప్రజలు తల డిల్లిపోతున్నారు. అంతుచిక్కని వ్యాధితో మరణిస్తున్న చిన్నారుల మృతులపై జిల్లా వైద్యాధికారి దృష్టి సారించి చిన్నారులు మరణాలు అరికట్టాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. శిశు మరణాలు ఎందువలన సంభవిస్తున్నాయో గుర్తించి గ్రామస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

## నాగరాజు కి శుభాకాంక్షలు తెలిపిన
# మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్ గౌడ్

**పామిడి నవంబర్ 22 సూర్య న్యూస్** రాయలసీమ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ బోర్డు జోనల్ చైర్మన్గా ఎన్నికైన పూల నాగరాజు ప్రమాణ స్వీకారోత్సవం అనంతపురం పట్టణంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో రమణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు ఆర్ జితేందర్ గౌడ్ హాజరై పూల నాగరాజుని అభినందిం చారు అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసినదానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తించి పదవి ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేశప్ప వీరభద్రయ్య రవిశంకర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన
# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**నియోజవర్గంలో ని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ**

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో నవంబర్ 22సూర్య న్యూస్** అమరావతిలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భేటీ అనంతరం జగ్గంపేట నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో



కూడా అభివృద్ధి కార్యక్రమాలు రోడ్లు డ్రైన్లు నిర్మించుకునేందుకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి ని ఎమ్మెల్యే కోరారు. అనంతరం చంద్రబాబు సభ్యత్వ నమోదు మీద ఎమ్మెల్సీ ఓట్లు నమోదు మీద దృష్టి పెట్టి నియోజవర్గంలో అధిక శాతం సభ్యత్వాలు ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఆదేశించారు.

# సభ్యత్వ నమోదులో నెంబర్ 1 టాప్ దిశగా పయనిస్తున్న అన్నదేవరపేట గ్రామం

**తాళ్ళపూడి నవంబర్ 21 సూర్య న్యూస్** తూర్పు గోదావరి జిల్లా లోని తాళ్ళపూడి మండలంలో ఉన్న అన్నదేవరపేట గ్రామంలో సభ్యత్వ నమోదుతో కార్యకర్తల కుటుంబ సభ్యులకు"భీమా ం ధీమా" కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ద్వారా సభ్యత్వన్ని 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా, మరియు పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు కల్పించనున్నారు. ఇంకెందుకు ఆలస్యం, వెంటనే ఈ కింది లింక్స్ క్లిక్ చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని టిడిపి కుటుంబ సభ్యులు అవ్వండి. ఈ క్రింద ఉన్న లింకు ని అనగా https://api.whatsapp.com/send/phoneR9053419999&textRTDP_RI బి09213866 ఓపెన్ చేసి టిడిపి సభ్యులుగా జాయిన్ అవ్వండి అని టిడిపి యువగలం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలుపుతూ ఇప్పటివరకు 500 పైగా సభ్యత్వాలు చెయ్యించి తాళ్లపూడి మండలం నుండి అన్నదేవరపేట గ్రామం నియోజకవర్గ



స్థాయిలో టాప్10 లో ఉంది. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరిస్తున్న సామాన్య ప్రజానీకానికి అలాగే మేము వెళ్తున్నప్పుడు అక్కడ మాకు సహకరిస్తున్న టీడీపీ కార్యకర్తలకు , అభిమానులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు మీకు ఎప్పుడు మేము రుణపడి ఉంటాము ముఖ్యంగా ప్రతి ప్రాంతం నుండి నాయకులు ఇంకా చొరవ తీసుకుని ఈ సభ్యత్వాలు 2000 పైగా చేసి టీడీపీని బలోపేతం చెయ్యాలని కోరుకుంటున్నామని టీడీపీ యువ గళం నాయకులు తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరిస్తున్న సామాన్య ప్రజానీకానికి అలాగే మేము వెళ్తున్నప్పుడు అక్కడ మాకు సహకరిస్తున్న టీడీపీ కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు మీకు ఎప్పుడు మేము రుణపడి ఉంటాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువగళం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

# చిలకలడోన్ గ్రామంలో తాగునీటి సమస్య

**గుప్పటి నీళ్ల కోసం కోటి తంటాలు...దాహం తీర్చలేని అధికారులు..!**

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్**

**మంత్రాలయం నవంబర్ 22 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని చిలకల డోన్ గ్రామం నందు తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు



పోగుల నేపాల్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రా మంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, అలాగే అధికారులు గ్రామ సమస్యలపై చూసి, చూడనట్లు వివరి స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నీటి సమస్య సంవత్సరం నుండి ఉందని, ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోవడం సిగ్గుచేటని వారు తెలిపారు. ఇలాంటి ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కార దిశలో ముందుకు పోవాలని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చిలకలడోన్ గ్రామంలో నీటి సౌకర్యం అందించాలని తెలిపారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తానని హెచ్చరించారు.

# గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ కార్యవర్గ సమావేశం

**దేవరపల్లి నవంబర్ 22 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం దేవరపల్లి విశ్రాంత







ఉద్యోగులు భవనం నందు పల్లా సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పిఎస్ ఎస్ ఎన్ పి శాస్త్రి మాట్లాడుతూ పి ఆర్ సి కమిటీని నియమించి ఆఫీస్ ఏర్పాటు చేసి నివేదిక ఇచ్చుటకు ఆలస్యం అవుతుంది కనుక వెంటనే మధ్యంతర భృతి ప్రకటించవల సిందిగా కోరారు. 20 18 జూలై నుంచి విశ్రాంతి ఉద్యోగులకు ఇవ్వాల్సిన డిఆర్ పిఆర్సి బకాయిలు వెంటనే నగదుగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు జి జేమ్స్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, రాజు తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి సూర్యప్రకాష్ రావు, సహాధ్యక్షుడు పిఎస్ ప్రసాద్, కోశాధికారి డి సాయిబాబా ఉపాధ్యక్షులు పి.వి.రామారావు, మండల ప్రధాన కార్యదర్శి ఈడుపుగంటి నాగేశ్వరరావు, గద్దె కృష్ణారావు, సయ్యద్ అలీ ఏలమాటి, సత్యనారాయణ, వీరవల్లి, శేషమణి తదితరులు పాల్గొన్నారు.

# జోన్8లో టౌన్ ప్లానింగ్ అవసరమా...!

**నాయకులకు బిల్డర్లకు,అధికారులు మీడియేటర్ల**

**విశాఖపట్నం/సింహాచలం నవంబర్ 22సూర్య న్యూస్ :** జోన్8 కార్యాలయం కాదు సెటిల్మెంట్ ఆఫీసులా తయారయ్యింది టౌన్ ప్లానింగ్ అధికారులు ఇయాల్టీపీలు బిల్డర్లు నాయకులకు అడ్డాగా



మారిపో యింది జోనెట్ కార్యాలయం వేపగుంట జోనల్ కార్యాల యంలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ ఉన్నా లేనట్టే. ఎవరికి నచ్చినట్టు వారు నిర్మాణాలు చేసుకోవడం విచ్చలవిడిగా అనాధికారిక నిర్మా ణాలు జరగడం ఫిర్యాదులు ఇచ్చి న అధికారులు స్పందించకపోవడం గమనించిన స్థానికులు వేపగుంట జోనల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థను తొలగిస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నా రు. ఇది ప్రజల కొరకు పనిచేసే కార్యాలయం కాదు అక్రమార్కులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ ప్లాన్లు అప్రూవల్ చేసుకునే కార్యాలయంగా మారిపోయింది ఇక్కడికి వచ్చిన అధికారులు కూడా నిబద్ధతతో పని చేయాలని ఉద్దేశం ఉన్నట్టు లేదు అనాధికారిక నిర్మాణాలకు అక్రమాలకు పాల్పడుతున్న వారికి సహకరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు అన్నది వాస్తవ సత్యం అని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు జిఓలపై చట్టాలపై ఎటువంటి భయం లేకుండా పోయింది ఎవరు మమ్మల్ని ఏమి చేయలేరులే అన్న ధీమాతో అధికారులు ఉన్నట్టు ఉన్నారని స్థానికులు అంటున్నారు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రకృతి వనరులు కోల్పోతున్నామని ప్రజలు మండిపడుతున్నారు సచివాలయం సంఖ్య,528,98వ వార్డులో టౌన్ ప్లానింగ్ వ్యవస్థను చీట్ చేస్తూ డమ్మీ ప్లాన్ పెట్టి ఉన్నారు నిజానికి స్టీల్ టు జి ప్లస్ టు అనుమతులు ఉంటే నిర్మాణం దగ్గర మాత్రం స్కిల్టు జి ప్లస్ త్రీ ప్లాన్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు టౌన్ ప్లానింగ్ అధికారుల ప్రోత్సాహము బిల్డర్ అత్యుత్సాహము తెలియదు గాని తీసుకున్న ప్లాన్ ప్రకారం కాకుండా అదనంగా నిర్మాణం పొంది దానికి టౌన్ ప్లానింగ్ వారు ఇచ్చారు అంటూ ఒక డమ్మీ ప్లాన్ ని పెట్టి ఉన్నారు దీనికి అప్పటి టిపిఓ తేజేశ్వరరావు సచివాలయం సెక్రటరీ సహకరించారు అన్న సమాచారం కూడా ఉంది ఇంత బాగోతం నడుస్తున్న అధికారులు మాత్రం తీసుకోవాల్సిన లంచాలు తీసుకుని బిల్డర్ చేసే అక్రమాలలో టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా పాలు పంపులు పొందారు ఇంత తతంగం నడుస్తున్న జీవీఎంసీ కమిషనర్ దృష్టిలో పడకుండా అధికారులు బహు జాగ్రత్తగా టౌన్ ప్లానింగ్ వ్యవస్థను అభివృద్ధిలో కుంటూ పడే విధంగా ప్రభుత్వానికి రావాల్సిన నిధులను వీరి సొంత ఖజానాలలో నింపుకుంటున్నారు ఇప్పటికే ఏసీబీ అధికారులు అనేక మార్లు జోన్8 కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన అధికారులు తప్పించుకుని తీరును చూసి స్థానికులు మరొకమారు గుర్తు చేసుకుంటున్నారు ఏదైనాప్పటికీ జీవీఎంసీ కమిషనర్ ఏసీబీ విజిలెన్స్ అధికారులు జోన్8 పై నిఘా పెంచాలని అక్రమదారులకు కొమ్ము కాస్తున్న వారిని శాఖా పరమైన చర్యలు తీసుకొని చట్ట వ్యతిరేకంగా నిర్మాణం చేస్తున్న బిల్డర్ పై నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ను డిమాండ్ చేస్తున్నారు.

# విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**జగ్గయ్యపేట నవంబర్22 సూర్యన్యూస్** తమిళనాడు రాష్ట్రంలోని సీనియర్ న్యాయవాది కన్నను అతి కిరాతకముగా, నడిరోడ్డుపై,దారుణంగా హత్య చేసినందుకు, విశాఖ పట్నంలోని మహిళ



లా స్టూడెంట్ పై, గ్యాంగ్ రేప్ చేసినందుకు నిరసనగాశుక్రవా రం జగ్గయ్యపేట బార్ అసోసి యేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు ఆధ్వ ర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నడిరోడ్డుపై హత్య చేసిన నిందితుని,విశాఖపట్నంలో విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ జరిపిన, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,బత్తుల వెంకటరామయ్య, కరణం నరసింహారావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు,రాయపూడి శ్రీనివాసరావు, జంగా నరసరాజు,. కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, దాసరి నాగేశ్వరావు, కరిసే రత్న బాబు, శ్రీధర్, అశోక్,శేషకుమారి, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# కోరగడ్డ నిర్వాసితుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం

**చర్లలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి...తాలుపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం పూర్తి చేయాలి**

**పట్టాలిచ్చిన పోడు భూములకు విద్యుత్తు, వ్యవసాయ బోరులు మంజూరు చేయాలి...సిపిఎం మండల మహాసభ డిమాండ్**

**చర్ల నవంబర్ 22 సూర్య న్యూస్:** సీతమ్మ సాగర్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులు అవుతున్న పేదల కోసం మరో సమస్యలు పోరాటానికి ప్రజలను సమాయత్తం చేస్తామని నిర్వాసితులకు








న్యాయం జరిగేంత వరకు సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. సిపిఎం చర్ల మండల తొమ్మిదవ మహాసభ శ్రీనివాస కళ్యాణ మండపంలో అమరజీవి సీతారాం ఏచూరి నగర్ కుంజా చిన్నక్క ప్రాంగణంలో జరిగింది. మహాసభను ప్రారంభిస్తూ అన్నవరపు కనకయ్య మాట్లాడారు. ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వేలాది మంది పేద కుటుంబాలను సీతమ్మసాగర్ లో ముంచటం అన్యాయమని వారు కోల్పోతున్న లంక భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తాలుపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం మూలన పడిపోయిందని దానికోసం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని, ప్రాజెక్టును ఆధునికరించాలని డిమాండ్ చేశారు .చర్ల మండలానికి సాగునీటి వనరులు కల్పించే వద్దిపేట చెక్ డాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూగోదావరిముంపు గ్రామాల ప్రజలకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాటాల ఫలితంగానే మూడు గ్రామాలకు సంబంధించిన గోదావరి ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, అనేక గ్రామాల్లో పోడు సమస్య పైన సిపిఎం పోరాడి విజయం సాధించిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో హాస్పటల్ సమస్య మీద సిపిఎం కృషివల్లనే డాక్టర్లు వచ్చారని తెలిపారు. మండల అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12,500 కూలి బందు పథకాన్ని మహిళలకు ప్రకటించిన 2500 ఆర్థిక సహాయం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు పొందిన పోడు సాగుదారులకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయాన్ని, కల్పించి వ్యవసాయ బోర్లను మంజూరు చేయాలని మండలంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చర్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మహాసభ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి శ్రీనివాస కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన పార్టీ నాయకులు కార్యకర్తలకు, అభ్యుదయ వాదులకు మహాసభ సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది. మహాసభకు పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్ పి సమ్మక్క, అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి మండల కార్యదర్శి మచ్చా రామారావు ,మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి రాధాకుమారి, దొడ్డి హరినాథ వర్మ, పామర్ బాలాజీ ,బందెల చంటి పార్టీ నాయకులు నవీన్ వరలక్ష్మి ,షారోని, నాగేశ్వరరావు ,కాంతయ్య రాంబాబు, శ్యామల చంద్రం. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ నాటక రచయిత

**బాదంగీర్ సాయి కన్నుమూత**

**విశాఖపట్నం నవంబర్ 22 సూర్య న్యూస్** ప్రముఖ నాటక రచయిత, రంగసాయి నాటక సంఘం, రంగసాయి నాటక గ్రంథాలయం వ్యవస్థాపకులు ఎ.వి.వి.ఎస్.మూర్తి (బాదంగీర్



సాయి) గురువారం సాయంత్రం ఆరు గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. విశాఖలో నివాసముండే ఆయన కొంత కాలంగా బ్రెయిన్ హ్యామెరెజ్ సమస్యలతో బాధపడుతున్నారు. గురువారం సాయంత్రం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మురళీనగర్లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. నాటక కళాకారుడైన బాదంగీర్ సాయి నటనతో సరిపెట్టుకోకుండా నాటక వికాసానికి కూడా తన వంతు కృషి చేసేందుకు నిరంతరం తపిస్తూ నాటక ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. దేశ, విదేశాల్లో ప్రసిద్ధి గాంచిన సురభి నాటకాలను విశాఖలో 40 రోజులపాటు ప్రదర్శింపజేశారు. అదే విధంగా విశిష్ట ప్రేక్షకాదరణ పొందిన అనేక నాటకాలను విశాఖ నగరంలో ప్రదర్శింపజేస్తూ 2010లో ఏర్పాటు చేసిన రంగసాయి నాటక సంఘం సంస్థ ద్వారా కృషి చేశారు. తెలుగు నాటక రంగ దినోత్సవం, ప్రపంచ నాటక రంగ దినోత్సవాల సందర్భంగా ఏటా మరుగుపడిన కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు, వారిని ఘనంగా సత్కరిస్తుంటారు. నాటకం అనేక సామాజిక వాస్తవాల విభిన్న దర్శణం. నేటికీ అధునాతన కళలకు చోదక శక్తిని అందించే రంగమని, అలాంటి నాటక సృజనను రానున్న తరాలకు అందివ్వాలని నాటక పుస్తకాల సేకరణ ప్రారంభించి, పది వేల కు పైగా నాటక గ్రంథాలతో 'రంగసాయి నాటక గ్రంథాలయం' ఏర్పాటు చేశారు. దేశంలోని తొలి నాటక గ్రంథాలయ ఆవిర్భావానికి కారణమైంది. తాను ప్రేమించే నాటక రచనలను నిక్షిప్తం చేసేందుకు ఏడు సంవత్సరాలు నాటక గ్రంథాలను నటులు, నాటక రచయితలు, సంస్థలను అర్థిస్తూ విలువైన సమాచారాన్ని సేకరించారు. అంతే కాదు, సేకరించిన ఆ నాటక గ్రంథాలను పదిలపరిచేందుకు దేశంలోనే ఏకైక నాటక గ్రంథాలయంగా మహా విశాఖ నగర పాలక సంస్థ శాశ్వత ప్రాతిపదికన రంగసాయి నాటక గ్రంథాలయం రూపుదిద్దింది. ఆయన మృతి చెందారని తెలుసుకున్న కళాకారులు, రచయితలు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించండి

**: ఛైర్మెన్ విలేఖరి గౌస్**

**కమిటీ సభ్యులతో కలిసి మండల విద్యాధికారికి వినతి**

**గోనెగండ్ల నవంబర్ 22 సూర్య న్యూస్** గోనెగండ్ల ఏ పి మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాల నందు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేలా మండల విద్యా అధికారులు



జిల్లా విద్యా అధికారులు సత్వరమే చొరవ చూపాలని స్కూల్ కమిటీ ఛైర్మెన్ విలేఖరి గౌస్, వైస్ ఛైర్మెన్ విమల పాఠశాల కమిటీ సభ్యులతో కలిసి మండల విద్యా అధికారి నిలకం ఠప్పకు వినతిపత్రాన్ని సమర్పించారు , అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా 6వ 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు బోధన చెప్పే ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సరైన సమయంలో బస్సు సౌకర్యం కలిగించేలా కృషిచేసి పాఠశాలలో శుభ్రమైన త్రాగునీటి వసతి కల్పించాలని కోరారు, పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే బోజనంలో నాణ్యత లోపించ కుండా చర్యలు తీసుకోవాలన్నారు, పాఠశాల ప్రాంగణం చుట్టూ పిచ్చి మొక్కలు మొలచి విష సర్పాలు లోపలికి ప్రవేశిస్తున్నాయని వెంటనే చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించేలా కృషి చేయాలన్నారు, మండల విద్యా అధికారి నిలకంఠప్ప మాట్లాడుతూ తమ పరిధిలోని విషయాలను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేసేందుకు కృషిచేస్తానని తమ పరిధిలో లేనివి జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు గానిగ బాషా, రషిదా బాను, శ్యామల, ఈరమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు గజేంద్ర రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధనకు ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలి

**కాకినాడ బ్యూరో నవంబర్ 22సూర్య న్యూస్ :** భవిష్యత్తును నిర్దేశించే జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అలవర్చాలిచెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా రోజు నిశిత పరిశీలన చేయాలి. డిసెంబర్ 7న నిర్వహించే మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలిప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని అంశాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రధానో పాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ డీఈవో పి.రమేష్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు నివారణకు చర్యలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్స్ నిర్వహిణ ఉపాధ్యాయులు హాజరు అటల్ టింకరింగ్, ల్యాబులు, అపార్ నమోదు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయులతో క్షుణ్ణంగా సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితర పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల ప్రత్యేక పాత్రని విద్యార్థుల అన్ని అంశాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా నిలిచేందుకు తమ భవిష్యత్తును ఉన్నతంగా



తీర్చిదిద్దుకోనేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అలవర్చాలన్నారు. చిన్నపిల్లల లైంగిక వేధింపులకు గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలు బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులను రోజు ఉపాధ్యాయులు నిశిత పరిశీలన చేసి సరైన మార్గదర్శనం చేయాలన్నారు. జిల్లాలో నూరు శాతం ఉపాధ్యాయులు హాజరు నమోదయ్యేలా మండల విద్యాశాఖ, ప్రధాన ఉపాధ్యాయులు చూడాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కింద జిల్లాలో 49 సైన్స్ ల్యాబులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విజ్ఞాన శాస్త్రాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా పలు ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. ఈ ల్యాబ్ ల సక్రమ నిర్వహణకు ఆరు నెలల పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు శాశ్వత సంఖ్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంటు రిజిస్టర్ లో భాగంగా (అపార్) కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల విద్య వివరాలను భద్రపరుస్తారన్నారు. జిల్లాలో అపార నమోదు ప్రక్రియలో వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. అపార నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. రానున్న డిసెంబర్ 7న నిర్వహించే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రశాంత వాతావరణంలో అన్ని పాఠశాలల్లో సమావేశాలు జరిగేలా చూడాలన్నారు. పదోతరగతి పరీక్షలకు మూడు నెలల మాత్రమే సమయం ఉందని పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పదోతరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. వివిధ అంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద నాణ్యమైన శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించేలా ప్రాధానోపాధ్యాలు సక్రమ పర్యవేక్షణలో చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారులు అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయుల సమగ్ర శిక్ష, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ భూమి ఇస్తే వెటర్నరీ వాళ్ళు
# అడ్డుకుంటున్నారు

**దళితులకు భూమి దక్కేవరకు పోరాటం చేస్తాం**

**ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి**

**బుక్కరాయసముద్రం నవంబర్ 22 సూర్య న్యూస్ :** అత్యంత దారుణంగా హత్యకు గురైన దళిత యువతి కుటుంబానికి భూమి దక్కేంతవరకు పోరాటం చేస్తామని ఎస్సీ,ఎస్టీ



సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల తాహసీల్దార్ పుణ్య వతిని బాధిత దళిత కుటుంబానికి భూమి స్వాదీనం చేయాలని సాకే హరి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. 2019 సంవత్సరంలో నగరానికి చెందిన దళిత యువతి స్నేహలతను ధర్మవరం పట్టణం సమీపంలో అత్యంత కిరాతకంగా హత్య చేయడం జరిగింది హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అన్ని కుల ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు దీనిపై స్పందించిన ప్రభుత్వం,అధికారులు ఆగ మేఘాల మీద న్యాయం చేస్తామని హామీలో భాగంగా బికె ఎస్ మండలం సిద్ధరాంపురం గ్రామం సర్వే నంబర్ 188–1బిలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని మృతురాలు స్నేహలత తల్లి మాదిగ లక్ష్మీదేవి పేరుమీద డి పట్టా,పాస్ పుస్తకాలు మంజూరు చేయడం జరిగింది అయితే ఈ భూమి శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ సంబంధించినదని వెటర్నరీ అధికారులు మాదిగ లక్ష్మీదేవిని భూమిలేకి రాకుండా అడ్డుకుంటూ వస్తున్నారని వాపోయారు ఇదే విషయాన్ని పలుదపాలుగా తాహసీల్దార్,ఆర్డీవో,డిఅర్వో,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరిన ఫలితం లేదన్నారు స్నేహలత హత్యపై అధికారులు నిర్లక్ష్యంను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన నిరసన కార్యక్రమాలు చేయడంతో కంటి తుడుపు చర్యలుగా అడ్డగోలుగా డి పట్టా ఇచ్చి ఇప్పుడు వెటర్నరీ భూమి అని కుంటి సాకులు చెబుతూ మమ్మల్ని మోసం చేయడం సరికాదన్నారు.ఇదే భూమిని మండల సర్వేర్ బాధితురాలికి హద్దులు చూపించడంతో సాగు చేసుకోవడానికి పోతే వెటర్నరీ వాళ్లు అడ్డుకోవడం సమంజసం కాదన్నారు.స్వయాన తహసిల్దారు పొరపాటు జరిగినట్టు అంగీకరిస్తున్నారంటే దీనికి పూర్తి బాధ్యత ఎవరు వహిస్తారో మీరే చెప్పాలని ఉన్నతాధికారులను సూటిగా ప్రశ్నించారు అధికారులు స్పందిస్తూ గతంలో ఉన్న అధికారులు చేశారు మేము ఏమి చేయాలేమని తెలిపారు దళిత,గిరిజనులపై జరుగుతున్న దాడులు,అత్యాచారాలు,హత్యలు నానాటికి పెరిగిపోతున్నప్పటికి వాటిని అరికట్టి చర్యలు తీసుకొని నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వే నంబర్ 188–1%దీ% లోని డి పట్టా మంజూరు చేసిన 5 ఎకరాల భూమిని మాదిగ లక్ష్మీదేవికి సాగు చేసుకోవడానికి అన్ని అవకాశాలు కల్పించాలని లేదంటే ప్రజాస్వామ్యబద్ధంగా భూమిలోకి పోవడానికి అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి ,పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు,జేఏసీ నాయకులుభాస్కర్,రామకృష్ణ,కార్తీక్,నారాయణస్వామి, దిలీప్ బాధితులు కుళ్లాయప్ప,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## ర్యాలీ హైస్కూల్లో మహిళా సంరక్షణ
# అవగాహన కార్యక్రమం

**పాల్గొని మాట్లాడిన సీఐ విద్యాసాగర్ ఎస్సై ఎస్ రాము**

**ఆత్రేయపురం నవంబర్22 సూర్య న్యూస్:** మహిళలు ఆత్మ సంరక్షణ కొరకు అవగాహన కలిగి ఉండాలని రావులపాలెం రూరల్ సీఐ సి.హెచ్.విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం





జిల్లా ఎస్పీ ఆదేశాలతో ర్యాలీ రామకృష్ణ జిల్లా ఉన్నత పాఠశాల హైస్కూల్లో ఆత్రేయపురం ఎస్ఐ రాము ఆధ్వర్యంలో మహిళా విద్యార్థులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాలలో ముందుంటూ మంచి భవిష్యత్తుకు బాట వెయ్యాలన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు అల్లరి ముఖాలు, పనీపాటా లేకుండా ఊరు తిరుగుతూ సోమరి తనంగా తిరిగే మానవ మృగాలు వారిపట్ల జాగ్రత్త వహించాలన్నారు. మహిళలను ఎవరైనా ఇబ్బంది పెట్టిన ఏడిపించిన అసభ్యకర మాటలు అన్న అటువంటి వారిపై తల్లితండ్రులకు లేదా స్కూలు మాస్టర్లకు, టీచర్లకు ,పోలీసులకు చెప్పాలన్నారు. అటువంటి వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే మహిళా విద్యార్థులకు రక్షణ కల్పిస్తారని ధైర్యం చెప్పారు. మీకు స్కూలు ఆవరణలో ఇబ్బందులు తలెత్తిన మహిళా పోలీసులు గ్రామాల్లో ఉంటారని వారికి కూడా కంప్లైంట్ చేయొచ్చు అన్నారు. అలాగే తల్లితండ్రులు టీచర్ల పట్ల గౌరవంగా మెలగాలన్నారు. తల్లి ప్రాణం పోసి జన్మనిస్తే, టీచర్లు విద్య నేర్పి మన జీవితాలకు వెలుగునిస్తారని అటువంటి వారిపట్ల గౌరవంగా ఉండాలని కోరారు. సిగరెట్టు గుట్కా ముందు తాగే వారి చెడు వ్యక్తుల పట్ల దూరంగా ఉండాలని కోరారు. అలాగే మీ తల్లితండ్రులకు మోటార్ సైకిల్లు ఉంటాయని, వారికి హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండేలా చూడాలన్నారు. ఎందుకంటే డ్రైవింగ్ లైసెన్స్ ఉండటం వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారికి గవర్నమెంట్ ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ పథకం వర్తించి డబ్బులు వచ్చే అవకాశం ఉందని ఎనకాల ఉన్నవారికి భరోసాగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్సై రాము మాట్లాడుతూ మహిళా విద్యార్థులను ఎవరైనా ఏడిపించిన అసభ్యకరంగా ప్రవర్తించిన అటువంటి వారిని మీరిచ్చే ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. ఈ కార్యక్రమంలో, స్టేషన్ సిబ్బంది, ర్యాలీ గ్రామ మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**సోమందేపల్లి నవంబర్ 21 సూర్య న్యూస్** మండల కేంద్రం వినాయక నగర్ కు చెందిన నవీన్ కుమార్ ఫ్యానుకు ఊరు వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం




సోమందేపల్లి కెనరా బ్యాంకు దగ్గరలో ఒక ఎలక్ట్రికల్ షాప్ నిర్వహిస్తున్న నవీన్ కుమార్ రాయల్ 34,షాపులోనే ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.ఎస్ వెంకటేశులు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు, తల్లి పేరు శ్యామలమ్మ, నవీన్ కుమార్ రాయల్ కు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామం సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామం,గత రెండు సంవత్సరాల నుండి సోమందేపల్లి మండల కేంద్రమైన కెనరా బ్యాంకు సమీపంలో ఒక షాపు బాడుగకు తీసుకొని ఎలక్ట్రికల్ %ఌ% ఎలక్ట్రానిక్స్, షాపు నిర్వహిస్తున్నాడు, గురువారం ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ రమేష్ బాబు తెలిపారు.

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్యను సన్మానించిన
# సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు

**యాదవుల ఐక్యత,అభివృద్ధి కోసం పాటుపడదాం..రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య**

**సోమందేపల్లి నవంబర్ 22 సూర్య న్యూస్** మండల యాదవ సంఘం నాయకులు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయను మర్యాదపూర్వకంగా కలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,మాట్లాడుతూ..రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన జాతి ఒక్క యాదవ జాతి రాష్ట్రవ్యాప్తంగా 20 శాతం పైచీలకు యాదవ, గొల్ల కులస్తులు ఉన్నారని అలాంటి యాదవ జాతి అభివృద్ధి ఐక్యత కోసం కృషి చేస్తానని యాదవ కులస్తుల ఐక్యత కోసం అందరూ పాటు పడదామని రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్ కేశవయ్యపేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గం లోని సోమందేపల్లి మండల వేణు మాధవ యాదవ హెల్పర్ సొసైటీ సంఘం నాయకులు,నూతనంగా రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్గా ఎన్నికైన కేశవయ్యను తన స్వగృహం నందు శాలువాతో పూలమాలు బొకే ల తో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దేశ స్థాయి వరకు ఒక్క యాదవ జాతి ఉన్నదని అలాంటి యాదవ జాతి ఈరోజు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా అన్ని రకాలుగా వెనకబడి ఉందని అలాంటి జాతి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాలుగా ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు



తమన గుర్తించిన పార్టీల కోసం ఎల్లవేళలా విధేయులుగా అభిమానం చూపుతామని గుర్తుంచుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు వీటన్నిటి పైన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి యాదవ గొల్ల కులస్తులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సోమందేపల్లి యాదవ సంఘం నాయకులు కోరారు భవిష్యత్తులో కుల అభివృద్ధి కోసం కుల ఐక్యత కోసం తమ వంతుగా కృషి చేస్తానని యాదవులు గొల్ల కులస్తుల కు జరుగుతున్న అన్యాయాలు రావాల్సిన వాటాలను



ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మహేష్ యాదవ్, అమరప్ప యాదవ్, నరసింహమూర్తి యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,రాజగోపాల్ యాదవ్, గోపాల్ యాదవ్ ,మైలార్ యాదవ్, ఓబులేష్ యాదవ్, రవి యాదవ్, మనోహర్ యాదవ్, అంజి యాదవ్ శ్రీనివాసులు నారాయణ తదితరులు ఉన్నారు.

# ముస్లింలకు మంత్రి క్షమాపణ చెప్పాలి

**వైసీపీ నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు**

**జగ్గయ్యపేట నవంబర్ 22 సూర్య న్యూస్ :** మంత్రి సత్యకుమార్ ముస్లింలకు క్షమాపణ చెప్పాలని వైసీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇంచార్జీ తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్




చేశారు స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన్నీరు మాట్లాడారు. శాసనమండలిలో గురువారం ముస్లింల పై ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నాగేశ్వర రావు ఖండించారు.100 ఎలుకలను తిన్న పిల్లి హజ్ యాత్రకు వెళ్లి వచ్చింది అని శాసనమండలిలో మంత్రి అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు మైనార్టీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే పార్లమెంటులో ప్రవేశపెడుతున్న వర్క్ బోర్డు తీర్మానాన్ని అందరూ కలిసి ఏకగ్రీవంగా ఖండించాలని మైనార్టీలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని వాళ్ళు ఎప్పటినుంచో భారత దేశంలో కలిసి జీవిస్తున్నారని వాళ్ళని విభజించి పాలించి వారికి ఇబ్బంది పెట్టటం వారి ఆస్తులపై నిబంధనలు మార్చటం సరైన పద్ధతి కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఫిరోజ్, జుబేర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి
# గ్రామస్తులు సహకరించాలి

**ఆర్డీవో రాణి సుస్మిత**

**గోపాలపురం నవంబర్ 22 సూర్య న్యూస్ :** జీలుగుమిల్లి నుండి కొవ్వూరు వరకు జాతీయ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని, కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారిని



రాణి సుస్మిత కోరారు. శుక్రవారం, మండలంలోని దొండపూడి గ్రామంలో గల .జీలుగుమిల్లి నుండి కొవ్వూరు జాతీయ రహదారి వయా , దొండపూడి గ్రామంలో 22 మీటర్లు, 18 మీటర్ల వెడల్పును రెవెన్యూ డివిజనల్ అధికారిని రాణి సుష్మిత పరిశీలించారు. దొండపూడి గ్రామస్తులు జాతీయ రహదారి కోసం 22 మీటర్లు వెడల్పు రోడ్డు నిర్మాణం చేపడితే చిరు వ్యాపారస్తులు, గృహాలు పూర్తిస్థాయిలో నష్టపోతామని, 18 మీటర్లు వెడల్పు నిర్మాణం చేపడితే పాక్షికంగా నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నేషనల్ హైవే నిర్మాణం అధికారులు పరిశీలించడానికి వస్తున్నారు వ్యాపారస్తులు, గృహస్తులు తమ గోడును నేరుగా అధికారులకు విన్నవించుకోవాలని ఆమె సూచించారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆమె సూచించారు. ఆర్డిఓ వెంట కె అజయ్ బాబు, వీఆర్వో ఊహ, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అవినీతిలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి
# గడించిన మాజీ సీఎం జగన్..!

**రాష్ట్రాన్ని బాగు చేస్తానని అందర్నీ నట్టేట ముంచాడు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్ :** జగన్మోహన్ రెడ్డితో కలిసి పనిచేసినందుకు అందరూ తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది రాబోయే పాతికేళ్లపాటు ఏపీ రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపాడు. సీబీఐ ఈడీతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఎఫ్.బి.ఐ





కూడా జగన్ అవినీతిని నిర్ధారించింది. రూ.1750 కోట్ల జగన్ లంచం తీసుకోవడం ఆయన అవినీతికి పరాకాష్ట.జగన్ తో కలసి నడిచేవారు వైసీపీలో కొనసాగితే దేశద్రోహంలో భాగస్వాములవుతారు.దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వం లో ఏపీ పురోగమిస్తుంది.ఏపీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి గురించి మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు అసెంబ్లీలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు శుక్రవారం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అవినీతి అంతర్జాతీయ స్థాయిలో ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్లో భారీ సౌరవిద్యుత్ ప్రాజెక్టులను కట్టబెట్టేందుకు ప్రయివేటు సంస్థల నుంచి అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి రూ.1,750 కోట్లు లంచం తీసుకున్నారని సాక్షాత్తూ అమెరికా దర్యాప్తు సంస్థే నిర్ధారణకు వచ్చిందన్నారు. అధిక ధరలకు సౌరవిద్యుత్ కొనేలా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బి.ఐ) తేల్చి చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు.ఒక్క అవకాశం అంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాగు చేస్తానని నమ్మించి అందరినీ జగన్మోహన్ రెడ్డి నట్టేట ముంచాడని ఆవేదన వ్యక్తం చేశారు. అందరం సిగ్గుతో తలదించుకునేలా వ్యవహరించాడన్నారు. ఒకప్పుడు సీబీఐ, ఈడి కేసుల్లో చిన్నదొంగ అనుకుంటే ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాడని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతిలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి బాగోతం వల్ల అందరం తలదించుకునే పరిస్థితి నెలకొందన్నారు.రాబోయే పాతికేళ్లపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలపై ఎంతో ఆర్థిక భారాన్ని మోపాడని పేర్కొన్నారు. గతంలో ఆయనతో కలిసి పని చేసినందుకు తెలుగుజాతికి క్షమాపణలు తెలియజేస్తున్నానన్నారు. కాకుంటే ముందుగానే జాగ్రత్తపడి జగన్మోహన్ రెడ్డిని వదిలించుకున్నట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్పష్టం చేశారు.దార్శనికులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పురోగమిస్తుందని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధిని మళ్లీ పట్టాలెక్కించాలని సీఎం చంద్రబాబునాయుడు తో కల్సి పనిచేస్తున్నామన్నారు. అవినీతిలో అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించినందుకు జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారతదేశానికి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న లూటీ విషయాన్ని గుర్తు చేస్తూ జగన్మోహన్ రెడ్డితో పాటు అదే పార్టీలో కొనసాగితే ఆయన చేసే దేశద్రోహంలో వైసీపీ నాయకులు కూడా భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులతోనే గ్రామాలు పరిశుభ్రం

**కలెక్టర్ పి.రంజిత్ భాషాకు వినతి పత్రం అందజేసిన బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్..సమస్యపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

**పత్తికొండ నవంబర్ 22సూర్య న్యూస్ :** స్వచ్ఛభారత్ కార్మికుల సేవలతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ బి.గోవర్ధన్ నాయుడు పేర్కొన్నారు. డివిజన్ కేంద్రమైన పత్తికొండలో అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశానికి విచ్చేసిన కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ను కలిసి గోవర్ధన్ నాయుడు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం బాగుపడుతుందన్న మహోన్నతమైన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమం నిలిచిపోయిందని తెలిపారు. పత్తికొండలో 16మంది ఉండగా, మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో 64 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించార న్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలోస్వచ్ఛభారత్ కార్మికులు ఎంతగానో శ్రమించినా వారి శ్రమకు తగిన వేతనాలు ప్రతినెలా ప్రభుత్వం నుంచి సక్రమంగా రాకపోవడంతో కార్మికులు గత 9 నెలల నుంచి విధుల్లోకి రాలేదని వివరించారు.పనిచేసిన 6 నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు





విడుదల చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ కార్మికులు లేకపోవడంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్థంగా మారిపోయి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్వచ్ఛభారత్ సంకల్పంతో లక్షలు వెచ్చించిఏర్పాటుచేసిన వాహనాలు పలు చోట్ల నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయని తెలిపారు. స్వచ్ఛభారత్ అమలుకు అధికారులు చొరవ తీసుకుని స్వచ్ఛభారత్ కార్మికుల సేవలను పునరుద్ధరించి వారికి సక్రమంగా వేతనాలుఅందించేలా గ్రామాలు పరిశుభ్రంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ కు సమస్యను వివరించారు. దీనికి కలెక్టర్ రంజిత్ భాషా సానుకూలంగా స్పందించి పారిశుద్ధ్య కార్మికుల వేతనాల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని వివరించినట్లు గోవర్ధన్ నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండిమల్లికార్జున, పూనామల్లికార్జున, బీజేపీ జిల్లా కార్యదర్శి హొసూరు బ్రహ్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజినేయులు, పత్తికొండ మండల బీజేపీ అధ్యక్షుడు శంకరయ్యాచారి, బీజేపీ నాయకులు గోరంట్ల, వీరేష్, బృహన్ గౌడు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 23 నవంబర్, 2024

## ఆస్తికోసం కన్న తండ్రిని కర్రలతో దాడి చేసిన కొడుకులు

**గోనెగండ్ల నవంబర్ 22 సూర్య న్యూస్** మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక వైయస్సార్ సర్కిల్ నందు కిరాణా వ్యాపారి మంత రాజు కుటుంబంతో నివాసం





ఉంటున్నాడు మంతరాజు ఆదిలక్ష్మికి ఇద్దరు కుమారులు కుమార్తె ఉన్నారు కుమారులైన నీలకంఠ. జగదీష్.తన తండ్రితో ఆస్తికోసం. మాకు పెళ్లిళ్లు చేయాలని తండ్రితో గొడవ పడగా తండ్రి మంతా రాజు నిరాకరించడంతో కొడుకులు కోపంతో తండ్రిని అతి దారుణంగా కళ్ళలో కారం కొట్టి కర్రలతో దాడి చేసి రెండు కాళ్లు విరగగొట్టి అతి తీవ్రంగా గాయపరిచారు. వారి అరుపులు విన్న స్థానికులు. గమనించి ఇంట్లో ఏం జరుగుతుందని. చూడగా తండ్రిని కుమారులు కర్రలతో అతి దారుణంగా కొడుతుంటే.తలుపులు బద్దలు కొట్టి.రక్తపు మడుగుల్లో పడి ఉన్న మంత రాజును అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తామన్నారు.

## ప్రభుత్వ కార్యాలయంలో అంతా అవినీతి మయం

**మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి**

**ప్రొద్దుటూరు నవంబర్ 22 సూర్య న్యూస్** తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ప్రభుత్వ కార్యాలయంలో అంతా అవినీతి మయం అయిందని వైస్ ఛైర్మన్ బంగారు రెడ్డి



పేర్కొన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి మాట్లాడుతూ రామేశ్వరంకు చెందిన బద్వేలు బాలమునిరెడ్డి సర్వే కోసం దరఖాస్తు చేసుకుంటే సర్వేయర్ కిషోర్ రూ.5వేలు లంచం అడిగారని ఆ విషయం నా దృష్టికి రాగా వెంటనే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళగా రసీదు చలానా డూప్లికేట్ అని, అలాగే మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ అని రుజువు అయ్యింద న్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఇంత అవినీతి జరుగుతున్నా స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి మాత్రం నీతి, నిజాయితి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. మున్సిపల్ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లో ఇప్పటికే రూ.4కోట్లు సంపాదించారని, ఎగ్జిబిషన్ కాంట్రాక్టర్ మున్సిపాలిటికి రూ.40 లక్షలు జమ చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశం లో 3 వ వార్డు ఇంచార్జ్ ద్వార్షల గురునాథరెడ్డి, కాంట్రాక్టర్ సందీప్ పాల్గొన్నారు.

### మహాభారతం,భగవద్గీతల పై డాక్టర్ తొగట సురేశ్ బాబుచే

## ధార్మిక ప్రవచనాలు

**ప్యాపిలి నవంబర్ 22సూర్య న్యూస్ :** ఈనెల 26వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం




నందు ప్రతిరోజు సాయంత్రం 6గంటల నుండి 8 గంటల వరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై డాక్టర్ తొగట సురేశ్ బాబుచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ ఈశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు కంచి నరేశ్ కుమార్, అంకాల పరమేశ్వరి దేవస్థానం నిర్వాహకులు గోపాల్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబందించిన కరపత్రాలను స్థానిక భజన మండలి సభ్యులచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రంగయ్య, ముద్దనూరు రామాంజనేయులు, కె. లక్ష్మీ సులోచన, కె.రాంప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

### ల్యాబ్స్, మౌలిక సదుపాయాలు లేని

## ఇంటర్ కాలేజిల పై చర్యలు తీసుకోవాలి

**ఆర్ఐఓకు వినతి పత్రాన్ని అందజేసిన రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు**

**కర్నూలు నవంబర్ 22సూర్య న్యూస్** ల్యాబ్స్, మౌలిక సదుపాయాలు లేని ఇంటర్ కాలేజిల పై చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి



వెంకటేశ్వర్లు, ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీ గురువయ్య శెట్టి గారిని కోరారు. ఈ మేరకు స్థానిక కర్నూలు నగరంలోని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో వారిని కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి నుండి ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు ప్రాక్టికల్ తరగతులు ప్రారంభించ లేదని అన్నారు.ప్రాక్టికల్ ల్యాబ్స్ లేని కళాశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రాక్టికల్ తరగతులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ యూ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రఘునాథ్, నాయకులు సుధాకర్, కిరణ్, పవన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

**ఆత్రేయపురం నవంబర్22 సూర్య న్యూస్:** అదనపు కట్నంపై ఇవ్వాలంటూ వేధిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలం ర్యాలీ గ్రామానికి చెందిన మోర్త దీవెనకుమారి కి సంవత్సరం క్రితం ముక్కామల మోర్త నరేంద్ర తో వివాహమైంది. అయితే పెళ్లి సమయంలో 3 లక్షల రూపాయలు వరకట్నం ఇవ్వడం జరిగింది. కొన్ని రోజులు కాపురం చేసిన తర్వాత అదనపు కట్నం కొరకు భర్త వేధించడం మొదలుపెట్టారు.దీనికి అత్తమామలు సపోర్ట్ సపోర్ట్ చేస్తున్నారని. వారి వేధింపులు ఎక్కువ అవ్వడం వల్ల దీవెన కుమారి ఇచ్చిన ఫిర్యాది, భర్త కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు.

## నారా లోకేష్ బాబు,మంత్రులను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రాప్తాడు నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విజ్ఞప్తులు**

**పింఛన్లు,రేషన్ కార్డులు, ఇళ్లు, తాగునీరు, రైతు, పంచాయతీ రాజ్, రెవెన్యూ సమస్యలపై విజ్ఞప్తులు...సానుకూలంగా స్పందించిన నారా లోకేష్ సహా పలువురు మంత్రులు**

**శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత 2వ రోజు శ్రీ నారా లోకేష్ బాబు,తో పాటు పలువురు మంత్రుల్ని కలిశారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె శుక్రవారం మంత్రులు నారా లోకేష్, అచ్చన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉన్న సమస్యల గురించి వివరించారు.గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాల పేరుతో ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ చేసిన దోపిడీ, పింఛన్లు,రేషన్ కార్డుల తొలగింపు, భూ అక్రమాలు వంటి వాటి గురించి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై కచ్చితంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడుని కలిసి రైతు సమస్యలపై విజ్ఞప్తి చేశారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వడంతో పాటు 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీ డ్రిప్ మంజూరు చేయాలన్నారు.కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సబ్సిడీలు ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో తెలుగు దేశం పార్టీ సానుభూతిపరుల రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని.. నేటికీ అవి పునరుద్దరించలేద న్నారు. దీని వలన చాలా మంది పార్టీ సానుభూతి పరులు



నష్టపోతున్నారన్నారు. కొత్త పథకాలకు కూడా అర్హత కోల్పోతున్నారని వివరించారు. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి ఆత్మకూరు, అనంతపురం రూరల్ తహసీల్దార్ కార్యాలయాలకు భవనాలు మంజూరు చేయాలన్నారు. డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్డీని కలిశారు. పండమేరు బ్రిడ్జి నిర్మాణానికి 1.8 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



నియోజకవర్గంలో పలు గ్రామాలకు రోడ్లు మంజూరు, పెండింగ్ లో ఉన్న త్రాగునీటి పథకాల అంశాల గురించి వివరించారు. వీటిన్నింటిపై మంత్రులు సానుకూలంగా స్పందించారు.

### కోతిపై కాలనీవాసుల ప్రేమ సంప్రదాయబద్ధంగా

## అంత్యక్రియలు







**సోమందేపల్లి నవంబర్ 21 సూర్య న్యూస్ :** సోమందేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ చౌడేశ్వరి(నక్కలగుట్ట) కాలనీ వద్ద వీధి కుక్కలు కోతి పై దాడి చేశాయి. అక్కడికక్కడే చనిపోయిన కోతికి హిందూ సాంప్రదాయ బద్ధంగా ఆ కోతికి అంత్యక్రియలు నిర్వహించారు. అక్కడే ఉన్న ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లి ఆ వానరానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడేశ్వరి(నక్కలగుంట) కాలనీకి చెందిన సుమారు 35 మందికి పైగా కాలనీవాసులు పాల్గొన్నారు.కోతిపై కాలనీ వాసులు చూపిన ప్రేమ, మానవత్వాన్ని అందరూ గ్రామంలోని ప్రజలు వారిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తకు ఆర్థికసాయం చేసిన

## కాటప్పగారి రామలింగారెడ్డి

**బుక్కరాయసముద్రం నవంబర్ 22 సూర్య న్యూస్** అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తకు ఆర్థికసాయం చేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి



రామలింగారెడ్డి శింగనమల నియోజక వర్గం బుక్కరాయ సముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త బేల్దారి హను మంతురెడ్డి కీ ఆర్థికసాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలిచి నా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగా రెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , మాజీఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, అంజి, బాషా, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుంట్ల సాయిబాబా మృతి పట్ల

## ప్రముఖుల సంతాపం

**జగ్గయ్యపేట నవంబర్ 22 సూర్యన్యూస్ :** స్థానిక ఎస్జీఎస్ కళాశాల సెక్రటరీ కల్వకుంట్ల సాయి బాబా శుక్రవారం అకాల మరణం చెందడం పట్ల పలువురు పట్టణ ప్రముఖులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జనసేన జిల్లా నాయకులు ఉదయభాను, వైసీపీ నాయకులు తన్నీరు నాగేశ్వరరావు తదితరులు సాయిబాబాకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.



### ఐటీ మంత్రివర్యులు లోకేష్‌తో...

## ఎమ్మెల్యే బలరామకృష్ణ భేటీ


**రాజానగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చ...నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే బలరామకృష్ణ**

**రాజానగరం, కోరుకొండ మండలాల్లో రెండు డిగ్రీ కాలేజీలు..గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ కాలేజీలు ఏర్పాటు చేయాలని వినతి**

**మధురపూడి ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్వేర్ కంపెనీలు ఏర్పాటు చేయాలి...సాఫ్ట్ వేర్ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి**

**ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరిన బలరాముడు**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 22 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో విద్య, ఉపాధి అంశాలకు సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర %ఎ=ఐ ఒ% ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ గారిని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. శుక్రవారం అసెంబ్లీ లాబీల్లో %ఎ=ఐ ఒ% ఐటీ మంత్రివర్యులు లోకేష్ ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఇచ్చిన 16 అర్జీలు, రాజనగరం నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చిన వినతుల గురించి లోకేష్ తో భేటీ అయిన బలరామకృష్ణ వాటన్నింటిపై కూలంకషంగా చర్చించారు. రాజానగరం నియోజకవర్గంలో విద్యార్థులు డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాజానగరంలో ఒక డిగ్రీ కళాశాల, కోరుకొండలో మరో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని విన్నవించారు. గాడాల, పుణ్యక్షేత్రం, తుంగపాడు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న ప్లస్ టు పాఠశాలలను ఇంటర్మీడియట్ కాలేజీలుగా మార్చాలని కోరారు. బాల బాలికలకు ఇద్దరికీ చదువుకునే అవకాశం కల్పించాలని, అన్ని సబ్జెక్టులు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ అన్నారు. శ్రీకృష్ణపట్నం, గాదరాడ గ్రామాల్లో ఇంటర్మీడియట్ కాలేజీలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా రాజానగరం నియోజకవర్గంలో ఒక ఐటిఐ కళాశాల, మరో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్న నన్నయ



యూనివర్సిటీకి తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. పెండింగ్ లో ఉన్న నాడు నేడు పాఠశాలకు సంబంధించిన పనులను పూర్తిచేసేందుకు ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించాలన్నారు. పాఠశాలల్లో వంటశాలలు, ప్రహరీ గోడలు, బాత్రూములు త్వరితగతిన పూర్తి చేయాలని విన్నవించారు. రాజనగరం నియోజకవర్గంలోని మధురపూడి ఎయిర్పోర్ట్ పరిసర ప్రాంతాల్లో సాఫ్ట్వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (%వాూ×%) మరియు సాఫ్ట్వేర్ కంపెనీలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మంత్రివర్యులు నారా లోకేష్ ని కోరారు. వీటికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. రాజానగరం నియోజకవర్గంలో ఉన్నత విద్యను అభ్యసించిన యువకులు హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లి సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారని వారికి గోదావరి జిల్లాలోనే ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. అభివృద్ధికి సహకరిస్తాం %ఎ=ఐ ఒ% ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ సమర్పించిన 16 అర్జీల గురించి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి 16 అర్జీలకు సంబంధించి పనులు ఏ స్థితిలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా అర్జీలను పరిష్కరించి రాజనగరం అభివృద్ధికి తగినతోడ్పాటునందిస్తామని %ఎ=ఐ ఒ% ఐటీ మంత్రివర్యులు నారా లోకేష్ గారు హామీ ఇచ్చారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## డ్రైనేజీ నిర్మాణంలో....
# నాణ్యత లోపించకూడదు

**డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపీపీ**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 22 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరిలో 16 లక్షలతో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పనులను శుక్రవారం ఎంపీపీ జూటూరు



హేమలత మారయ్య లు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో వారు మాట్లాడుతూ చిప్పగిరి విజయదాసరకట్ట రోడ్డు పక్కన డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతంగా జరుగుతున్నాయి అన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు ఎంపీపీ నిధుల నుండి 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. అభివృద్ధి ధ్యేయంగా పనులను చేపడుతున్నామన్నారు. గ్రామంలోని మురికి నీరు ప్రధాన రోడ్డు పక్కన దేవాలయానికి వెళ్లే దారి పక్కన నిల్వ ఉండడంతో భారీ దుర్వాసన వస్తుందని ప్రజలు కోరడంతో, అధికారుల ఆదేశాల మేరకు, ఎంపీపీ నిధుల నుండి నిధులను కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ముందు ముందుకు అన్ని గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేసి కృషి చేస్తామన్నారు. నిర్మాణ పనులలో నాణ్యత లోపించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యత గల ఇసుక, కంకర, సిమెంటు వాడాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథ్, కాంట్రాక్టర్ రంగస్వామి, పాల్గొన్నారు.

# 29న మహానందిశ్వరునికి లక్ష బిల్వార్చన

**మహానంది నవంబర్ 22 సూర్య న్యూస్:** కార్తీక మాసం పురస్కరించుకొని మహానందిలో స్వయంభు గా వెలిచిన శ్రీ గంగా కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామికి ఈనెల



29,30 తేదీల్లో కార్తీక మాసపు ముగింపు ఉత్సవాలు జరుగుతాయి అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల రామకృష్ణ విద్యా సంస్థల అధినేతలైన గడ్డం రామకృష్ణారెడ్డి, విజయకుమారి సహకారంతో నవంబర్ 29,వ తేదీ శుక్రవారం కార్తీక మాస, మాసశివరాత్రిని పురస్కరించుకుని శ్రీ మహానందీశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక మహారుద్రాభిషేకం, సాయంత్రం ప్రదోష కాలంలో లక్షబిల్వార్చన, చండీయాగం 30,వ తేదీ శనివారం కార్తీక అమావాస్య రోజున శ్రీ కామేశ్వరీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, విశేష హెూమాలు, పూర్ణాహుతి సాయంత్రం శాంతి కల్యాణోత్సవము వైభవంగా జరుపుకోబడుతుంది. యావన్మంది దర్శించి తరించగలరు అని ఆలయ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, వేద పండితులు,అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత


**దుత్తలూరు నవంబర్ 22 సూర్య న్యూస్** సనాతన ధర్మమే ఒక శాస్త్రీయత అని మన పూర్వికులు ఆచరించి మనకు నేర్పిన విధానమే సనాతన ధర్మమని దుత్తలూరు ఎస్సై పి



ఆదిలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థాన కళ్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాల మహిళా కన్వీనర్ శిక్షణ రెండవ రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మిమాట్లాడుతూ, ఎటువంటి సాంకేతికత మరియు పరికరాలు,యంత్రాలు లేని రోజుల్లో సొరంగాలు, దేవాలయ గోపుర కళా నైపుణ్యం, దేవి దేవతల విగ్రహాల అక్కటి ఇంత శాస్త్రీయత మనకు మన పూర్వికులు అందించిన గొప్ప వరం అని, ప్రతి ఒక్కరూ ధర్మాన్ని పాటిస్తూ, కుటుంబ సభ్యులకు, సమాజానికి అవగాహన చేయాలని,కట్టు,బొట్టు మన సాంప్రదాయం అని వాటి విశిష్టత తెలియచేశారు. అదేవిధంగా జోనల్ ధర్మప్రచారక్ వెంగళ్ రెడ్డి మాట్లాడుతూ, దేవాలయ కేంద్రంగా వారం వారం భజన,పౌర్ణమికి సామూహిక హారతి,రెండవ ప్రదోష సత్సంగము,ఏకాదశికి నగర సంకీర్తన,నెలకు ఒకసారిగ్రామ ధార్మిక సమితి సమావేశాలు జరుపుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమన్వయ ప్రముఖ్ కోటంరెడ్డి, రాఘవరెడ్డి,జిల్లా సహ కన్వీనర్ పోలిశెట్టి బ్రహ్మయ్య,మేకపాటి మాల్యాద్రి, మాలేపాటి మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.

## గాయపడ్డ యువకుడుకి ఓల్డ్ శ్రీరామ్
# ఫైనాన్స్ సిబ్బంది ఆర్థిక సాయం

**ఆత్రేయపురం నవంబర్22 సూర్య న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడికి ఓల్డ్ శ్రీరామ్ ఫైనాన్స్ సిబ్బంది ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొత్తపేట మండలం



రామయ్య నూతి మెరక గ్రామానికి చెందిన దంగేటి శేఖర్ అనే యువకుడు ఇటీవల రావులపాలెం బ్రిడ్జి మీద ఘోర ప్రమాదానికి గురై కావడం వల్ల తలకు బలమైన గాయం అయ్యింది. అతనికి రాజమండ్రి బోలినేని హాస్పిటల్ నందు చికిత్స అందించారు. కానీ సుమారుగా ఒక సంవత్సరం వరకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులు తెలియజేశారు. అతని కుటుంబ సభ్యులు ఇంటి వద్దనే అతనికి వైద్య సేవలు చేస్తూ ప్రతి పదిహేను రోజులకు ఒకసారి వైద్య చికిత్సకు రాజమండ్రి తీసుకెళ్లడం జరుగుతుంది. చిన్న వయస్సులోనే ఈ ప్రమాదం జరగడం వల్ల ఒక్కసారిగా కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే ఉండటంతో వైద్య చికిత్సకు కూడా కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకుని రావులపాలెం శ్రీరామ్ ఫైనాన్స్ ఓల్డ్ సిబ్బంది గరపాటి అయ్యప్ప స్వామి, అవినాష్ చౌదరి,జి. రమేష్ (ఫైవ్ స్టార్ మేనేజర్), ర్యాలి నాగబాబు, దుర్గా ప్రసాద్ మందపల్లి,కొమరాజులంక నాగు, జంపన రాంబాబు %ఽ% ఓల్డ్ సిబ్బంది సహకారంతో వైద్య చికిత్స నిమిత్తం 85 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ ఓల్డ్ బ్యాచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సిబ్బంది మాట్లాడుతూ ఈ అబ్బాయి కుటుంబ కు ఇంకా ఎవరైనా దాతలు సహకరించాలి అంటే 9000256654 (దంగేటి శేఖర్ ) కు ఫోన్ పే చేయగలరు అని కోరారు.

## రాష్ట్రస్థాయి సెపక్‌త్రా పోటీలకు హత్తి బెలగల్ విద్యార్థులు ఎంపిక

**కర్నూలు బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్:** ఈనెల 21 కర్నూల్ లో జరిగిన సెపక్‌త్రా ఎంపిక పోటీల్లో అండర్ 14 విభాగంలో హత్తి బెలగల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన



ఉపాధ్యాయుడు శివప్రసాద్ తెలిపారు. బాలుర విభాగంలో కే.వరుణ్ కుమార్ 9వ తరగతి పి.మౌలా హుస్సేన్ ఎంపికయ్యారు. నంద్యాల జిల్లాలో నందికొట్కూరులో ఈనెల 26, 27 వతేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సెపక్‌త్రా పోటీలకు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు శివప్రసాద్ వ్యాయామ ఉపాధ్యాయుడు చిన్నబాబుతెలిపారు.

## పెంటపల్లి గ్రామ ప్రజలకు అండగా ఉండి...
# అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**

**తూర్పుగోదావరి/ గోకవరం నవంబర్ 22సూర్య న్యూస్:** పెంటపల్లి గ్రామ ప్రజలకు అండగా ఉండి, అన్ని విధాల పెట్టుకుని గ్రామంలోకి ఊరేగించారు. అనంతరం కార్తీక వన సమారాధనలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ తెలిపారు. మన హిందూ ధర్మ చాలా గొప్పదని, మన ఆచారా అలవాట్లలో సైన్సు తో కూడిన అపరమైన పరిజ్ఞానం







సహాయ సహకారాలు అందిస్తానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. పెంటపల్లి గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద గ్రామస్తులు నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. కంబాల శ్రీనివాస రావు అమ్మవారిని నెత్తిమీద సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంటపల్లి గ్రామస్తులకు భక్తి భావాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వారు తనపై చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని కృష్ణుని ఆలయానికి సుమారు 38 వేల రూపాయలతో విగ్రహం చేయించడం జరిగిందని, త్వరలోనే కమిటీ సభ్యులకు అందిస్తామన్నారు. అలాగే రామాలయం వద్ద మంచి నీటి బోరు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారని, త్వరలోనే బోర్ వేయిస్తామని ఉందన్నారు. మహిళలందరూ నుదుట స్టికర్ బదులు, గంధం లేక కుంకుమని గాని బొట్టుగా పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు పెంటపల్లి గ్రామానికి ఏది కావలసిన లేదనకుండా చేశానని, ఇక ముందు కూడా అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథ రావు శర్మ, కట్టా కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాలో అంతరాయం



**గుంతకల్లు నవంబర్ 22 సూర్య న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని సిబిటియు కాలనీలో 600 ఎం ఎం ఎమ్మెస్ పైపు లైను కొత్తది ఏర్పాటు చేస్తున్నందున పట్టణంలో ఈరోజు మరియు రేపు త్రాగునీటి సరఫరాకు తాత్కాలిక అంతరాయం కలుగుతుందని మున్సిపాలిటీ అధికారులు తెలియజేశారు. కావున పట్టణ ప్రజలు సహకరించాలని తెలియజేశారు.

## ఏపీలో ఎన్టీపీసీ భారీ పెట్టుబడులు రాష్ట్రంలో
# విద్యుత్ రంగానికి మహర్దశ

**లక్షా 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి:ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 22సూర్య న్యూస్:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగానికి మహర్దశ ప్రారంభమైందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. మహారత్నలో ఒక్కటైన ఎన్టీపీసీ సంస్థ తన 'ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్' ఆధ్వర్యాన ఈ రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందని, ఈ మేరకు ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎన్ఆర్ఈడీసీఏపీ) - ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్) మధ్య ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈ ఒప్పందం అమలులోకి రావడం ద్వారా రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు నెలకొల్పేందుకు రూ. 1,87,000 కోట్ల పెట్టుబడి ఎన్జీఈఎల్ పెట్టనుందని, దీని ద్వారా దాదాపు రాష్ట్రంలో 1,06,250 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి చేసే విధంగా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక విద్యుత్ రంగ ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ జాయింట్ వెంచర్‌తో పెద్దఎత్తున నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు రావడమే కాకుండా, ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాల రూపురేఖలు మారతాయని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోవడం చూశామని, కూటమి ప్రభుత్వం వచ్చిన 5 నెలల్లోనే లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు కార్పొరేట్ సంస్థలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం ఎప్పుడూ విద్యుత్ ఛార్జీలను పెంచడంపైనే దృష్టి సారించింది తప్పితే రాష్ట్రానికి, ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు ఏనాడు చేయలేదన్నారు. తమ కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలన్నీ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
# విడవలూరు టిడిపి నాయకులు



**విడవలూరు నవంబర్ 22 సూర్య న్యూస్ :** విడవ లూరు మండలంలో కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కిజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కేక్ కటింగ్ చేసి బ్రెడ్డు అందించారు. ఈ కార్యక్రమంలో పాశం శ్రీహరి రెడ్డి, వెముకుల శ్రీనివాసులు, బెజవాద గోవర్ధన్ రెడ్డి, మాతూరు సీనయ్య,సత్యం రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులు,మహిళలు
# గంజాయికి బానిస అయ్యారు

**ఒక బీసీ మహిళా మంత్రి సవిత అనడం చాలా ధుర్మాగం**

**పెనుకొండ నవంబర్ 22 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ, గంజాయికి బానిస అయ్యారని రాష్ట్ర ప్రజల ఆత్మాభిమానం దెబ్బతీసిన మంత్రి సవిత రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని వైసీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం,మాజీ సీఎం వైయస్ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారు గంజాయికి



బానిస అయ్యారు అని ఒక మహిళా మంత్రి సవిత అనడం కూటమి నీచ రాజకీయాలకు నిదర్శనం,సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఉద్దేశించి ఏవిధంగా సభలో మాట్లాడలో తెలియని ఈ బీసీ మహిళా మంత్రి సవిత వర్గంలో వుండటం మన దౌర్భాగ్యం అంటూ మంత్రి సవిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర మాజీ మహిళా మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్, పేర్కొన్నారు.

## ఎంఈఓ కార్యాలయం వద్ద మధ్యాహ్నం
# భోజన పథకం కార్మికుల ఆందోళన

**దేవరపల్లి నవంబర్ 22సూర్య న్యూస్** మండలంలో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు స్కూల్ స్వీపర్లకు రావాల్సిన వేతన బకాయిలను తక్షణ ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి యస్ భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక దేవరపల్లి ఎంఈఓ కార్యాలయం వద్ద సిఐ టియు ఆధ్వర్యం లో స్కూల్ స్వీపర్లు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఆందో ళన నిర్వహిం చారు. ఈ సందర్భం గా భగత్ మాట్లా



డుతూ క్షేత్రస్థాయిలో విద్యార్థులకు సేవలందిస్తున్న స్కూల్ స్వీపర్లు మధ్యాహ్న భోజన పథకాల కార్మికులకు రావలసిన వేతన బకాయిల ఇవ్వకపోవడం వల్ల తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్కూల్ స్వీపర్లకు ఐదు నెలలు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మూడు నెలలు వేతన బకాయిలు ఉన్నాయని తెలిపారు ప్రతి నెల సక్రమంగా వేతనాలు ఇవ్వాలని కోరారు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్కూల్ విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలను పెరిగిన ధరలు కు అనుగుణంగా పెంచాలన్నారు యూనిఫామ్ ఇవ్వాలని సెలవులు మంజూరు చేయాలని కోరారు మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందన్న హామీని అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు నిబంధన పేరుతో స్కూల్ స్వీపర్లపై పని ఒత్తిడి పెరిగిందని నిబంధనను తొలగించి ఒత్తిడిని అరికట్టాలని కోరారు. అనంతరం ఎంఈఓ తిరుమల దాసు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు వై పుష్పకుమారి, గుడిమెట్ల విమల, సాధనాల గంగా లింగంగంట వెంకటలక్ష్మి, షేక్ కరీబ్ యాళ్ల బుజ్జమ్మ, మధ్యాహ్న భోజన పథకం నాయకురాలు దుగ్గిన మాణిక్యం ఎం రాజకుమారి షేక్ రంజాని షేక్ మస్తాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్ పార్కు కృషికి MLA బీవీకి కృతజ్ఞతలు తెలిపిన: TNSF

**ఎమ్మిగనూరు నవంబర్ 22 సూర్య న్యూస్** బనవాసిలో 77 ఎకరాల్లో టెక్స్ టైల్స్ పార్కు కృషికి నిరుద్యోగ యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాదిగ నాగరాజు,సురేంద్రరెడ్డి, రంజిత్ కుమార్,బొగ్గురమేష్, నాయుడులు బీవీ కి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులకు సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు మాదిగ నాగరాజు మాట్లాడుతూ గతంలో ఎమ్మిగనూరు మండలం బనవాసిలో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు చేనేత,జౌళి శాఖకు 91 ఎకరాల ప్రభుత్వ భూమిని 2016లో %ఙా% ప్రభుత్వం డా.బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేశారని,2019 లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి టెక్స్ టైల్స్ పార్కు ద్వారా ఎటువంటి ఉపయోగం లేదని,వాటిని తుంగలో తొక్కి,నిరుద్యోగుల ఆశలపై నీళ్ళుచల్లారని మండిపడ్డారు. మళ్లీ ఇప్పుడు డా.బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత టెక్స్ టైల్స్ పార్కు గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి,మంత్రి సవిత తో సాంక్షన్



చేయించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. సందర్బంగా మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ టెక్స్ టైల్స్ పార్కు వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని వారు పేర్కొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ టౌన్ అధ్యక్షులు సి.రంజిత్ కుమార్ మాట్లాడుతూ నిబంధనల మేరకు మూడేళ్లలో ఈ భూమిని వినియోగించకపోవడంతో 2020లో కర్నూలు కలెక్టర్ ఈ కేటాయింపులు రద్దు చేసి,పేదల ఇళ్ల స్థలాలకు 13.96 ఎకరాలను కేటాయించి,మిగతా 77ఎకరాల్లో టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో మంత్రి సవిత పేర్కొన్నారని అన్నారు. అలాగే గోనెగండ్ల మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొగ్గురమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ టెక్స్ టైల్స్ పార్కు వల్ల ఈ దాదాపు 15 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు డా.బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారికి ఎమ్మిగనూరు నియోజకవర్గ నిరుద్యోగులు ఎంతో రుణపడి ఉంటామని సంతోషంతో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు,ఐ టీడీపీ సోషల్ మీడియా రాంపురం రఫీక్,హరి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 23 నవంబర్, 2024

## విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన

# టిడిపి నాయకులు

**నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న బస్సులను యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి: పెనుకొండ టిడిపి నాయకులు**

**పెనుకొండ నవంబర్ 22 సూర్య న్యూస్** పెనుకొండ నగర పంచాయతీ ఇస్లాపురం గ్రామం వద్ద గల నాగప్ప కుంట కట్ట వద్ద ఘనగిరి ప్రవేటు పాఠశాలకు చెందిన ప్రైవేటు



బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా రివర్స్ డ్రైవ్ చేయడం వల్ల విద్యార్థి అఖీల్ ను ఢీ కొట్టిన ప్రవేటు పాఠశాల బస్సు , చికిత్స కై హాస్పిటల్ కి తరిలించగా విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్లి విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం జరిగింది, నిబంధనలు పాటించని స్కూల్ యాజమాన్యం పై, మరియు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని పోలీసు లను కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, కౌన్సిలర్ హనుమంతు, నాయకులు వడ్డీ శ్రీనివాసులు, వడ్డీ గోవిందు,త్రివేద, వడ్డీ నాగప్ప, వడ్డీ నారాయణ,చంద్ర, నంజుండ, సుబ్రహ్మణ్యం,పులుగూర శ్రీనివాసులు , యల్లాద్రి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రూఅఫ్ చార్జలను ప్రభుత్వమే భరించాలి

**సిపియం నాయకులు**

**దేవరపల్లి నవంబర్ 22సూర్యన్యూస్** విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని ప్రజలపై భారాలను వేయొద్దని సిపిఎం సీనియర్ నాయకులు ఉండవల్లి కృష్ణారావు



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యుత్ ట్రూ అప్ చార్జీలను ప్రభుత్వ భరించాలని స్మార్ట్ మీటర్ల ఆలోచన ఉపసహరించుకోవాలని కోరుతూ స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉండవల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి విద్యుత్ బారాలు ప్రజలపై వేయమని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు హామీకి విరుద్ధంగా ట్రూ అప్ చార్జీల పేరిట ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు స్మార్ట్ మీటర్ల బిగింపు పేరుతో అదా నీ కంపెనీకి వేల కోట్ల రూపాయల దోచిపెడుతున్నారని తెలిపారు దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేయటానికి ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గం అన్నారు అనంతరం విద్యుత్ శాఖ ఏ ఈ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కే రత్నాజీ పిన్నమనేని సత్యనారాయణ మడిల్లి రామారావు ఎస్ భగత్ తదితరులు పాల్గొన్నారు.

# హైవేపై యాక్సిడెంట్స్, నేరాల నియంత్రణ

**ప్రత్యేక కార్యాచరణతో నేరుగా రంగంలోకి దిగిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ**

**ముఖ్యమైన హైవే ట్రాఫిక్ జంక్షన్లలో సీసీ కెమెరాలు, స్పీడ్ కంట్రోల్ ట్రాఫిక్ బోర్డ్స్**

**సరైన లైటింగ్ ఏర్పాట్లకు అధికారులకు ఆదేశాలు**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 22 సూర్య న్యూస్** జిల్లాలోని వివిధ హైవే పోలీస్ స్టేషన్ల పరిధిలో గల ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లు అయినటువంటి మొరంపూడి,






పిడింగొయ్యి, జేఎన్ రోడ్, ఏవి అప్పారావు రోడ్ మరియు లాలాచెరువు పాయింట్లను జిల్లా ఎస్పీ సంబంధిత ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్లతో కలిసి పరిశీలించి, యాక్సిడెంట్స్, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు, స్పీడ్ కంట్రోల్ ట్రాఫిక్ బోర్డ్స్ మరియు సరైన లైటింగ్ ఏర్పాటు చెయ్యాలని అధికారులకు ఆదేశాలిచ్చినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో హైవేపై యాక్సిడెంట్స్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దాని ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నామని. రహదారి భద్రత పై ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు జిల్లా అంతట నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ సందర్శనలో భాగంగా జిల్లా ఎస్పీ గారితో పాటుగా ఇన్స్పెక్టర్(ఎస్ బి) అనుసూరి శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్(బొమ్మూరు) కాశీ విశ్వనాథ్ ఇన్స్పెక్టర్( సోషల్ మీడియా అండ్ సైబర్ క్రైమ్) జి. ఉమామహేశ్వరరావు ఇన్స్పెక్టర్ (ట్రాఫిక్-1) నబి ఇన్స్పెక్టర్ (ట్రాఫిక్-2) చింతా సూరిబాబు సబ్ ఇన్స్పెక్టర్( ఐటి కోర్) అయ్యప్ప రెడ్డి , ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని

# ఘనంగా జరుపుకుందాం

**- జిల్లా వికలాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా**

**కర్నూలు బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్:** కర్నూలు ఉమ్మడి జిల్లా వికలాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమ అధ్యక్షతన జిల్లాలోని వికలాంగుల సంఘాల నాయకులతో



ప్రపంచ వికలాంగుల దినోత్సవం జరిపేం దుకు అందరి నాయకు ల సలహాలు తీసుకు న్నారు. అనంతరం డిజే బుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మరి యు వివిధ వికలాంగుల సంఘం నాయకులతో కలిసి నంద్యాల జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులో కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ వికలాంగుల పట్ల చిన్నచూపు చూస్తూ సమస్యలపై నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని అతని ని సదరం క్యాంపు నుండి తీసివేయాలని, నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో మరియు సచివాలయాలలో వికలాంగుల హక్కుల చట్టం 2016 టోనీ ముఖ్యాంశాలను ఫ్లెక్సీ రూపంలో ఏర్పాటు చేయాలని, నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు సచివాలయంలో రాంపులు ఏర్పాటు చేసి పై అంతస్తులో ఉన్న వాటిని క్రిందికి మార్చాలని తదితర సమస్యలను వికలాంగుల అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా మేడం గారికి వినతి పత్రం అందజేశారు.

## ప్రైవేట్ బస్సు ఢీకొని మరణించిన విద్యార్థి....

# అఖిల్ కుటుంబానికి న్యాయం చేయాలి

**విద్యాశాఖ ,ఆర్టీవో నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదాలు సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్**

**పెనుకొండ నవంబర్ 22 సూర్య న్యూస్** పెనుకొండ మండలం ఇస్లాపురం గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు విద్యార్థి అఖిల్ 13 సంవత్సరాలు పెనుకొండ పట్టణంలో శాంతినికేతన్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు ఈరోజు ఉదయం పాఠశాలకు పోవడానికి సైకిల్ పై బయలుదేరి వస్తున్న ఇస్లాపురం చెరువు కట్ట వద్దకు ప్రైవేటు పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు డ్రైవర్ రివర్స్ చేయడంతో అతివేగంగా ప్రైవేట్ బస్సు వచ్చి సైకిల్ పై అఖిలపైబస్సు ఎక్కింది అక్కడికక్కడే అఖిల్ మరణించాడు దీనికి కారణం విద్యాశాఖ ,ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి ప్రైవేట్ బస్సుల్లో విద్యార్థుల్లో పరిమితకు మించి అధిక సంఖ్యలో విద్యార్థులు ఎక్కిస్తున్నారు బస్సుకు




సంబంధించిన ఫిట్నెస్ నాణ్యత బస్సులు లేకపోవడం దీన్ని ఆర్టీవో అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో ఈ రకమైన ప్రమాదాలు జరుగుతున్నాయి దీనికి బాధ్యత ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం,విద్యాశాఖ , ఆర్టీవో అధికారులు బాధ్యత వహించాలని అదేవిధంగా వెంటనే ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సులను పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా అధికారులకు హెచ్చరించారు ప్రమాదంలో చనిపోయిన విద్యార్థి అఖిల్ కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావల్లి, సిఐటియు మండల నాయకులు మహబూబ్ బాషా , ఆటో నాగప్ప, రవి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల తనిఖీలు

**తిరుపతి డిఎల్పిఓ సురేష్ కుమార్ నాయుడు**

**చిన్న గొట్టిగల్లు నవంబర్ 21 సూర్య న్యూస్** చిన్న గొట్టిగల్లు మండలం గ్రామపంచాయతీలోని రంగన్న గారి గడ్డ భాకరాపేట చిట్టే చర్ల దీందార్ పల్లి గ్రామ




పంచాయతీలను శుక్రవారం తిరుపతి డిఎల్పిఓ సురేష్ కుమార్ నాయుడు అకస్మకంగా తనిఖీ చేశారు. అంతేకా కుండా గ్రామపంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అంతేకాకుండా 90 రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేసుకుని ఇంటి పన్ను లు వసూలు చేయాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో త్రాగినీటి సరఫరా పై దృష్టి సాధించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ లక్ష్యాలను చేరవేర్చాలన్నారు. అంతేకాకుండా వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రపరచి శుద్ధమైన నీటిని ప్రజలకు సరఫరా చేయాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలిగితే మాత్రం సహించే ప్రసక్తే లేదని కార్యదర్శులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ సతీష్ కుమార్ ఈ ఓ ఆర్ డి సోమశేఖర్ రెడ్డి మరియు స్వచ్ఛభారతి కిషోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ ఎన్సిసి డే వేడుకలు

**సైకిల్ ర్యాలీని ప్రారంభించిన కమాండింగ్ ఆఫీసర్ బిఎస్ ప్రసాద్**



**కర్నూలు బ్యూరో నవంబర్ 22 సూర్య న్యూస్:-** 77వ ఎన్సిసి డే వేడుకల సందర్భంగా 28 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ బిఎస్ ప్రసాద్ మరియు ఆడేమ్ ఆఫీసర్ మేజర్ శశికుమార్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీని ప్రారంభించి కమాండింగ్ ఆఫీసర్ బిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి వల్ల విద్యార్థుల్లో కర్తవ్యం మరియు క్రమశిక్షణ కర్తవ్యం, ఐక్యత మరియు క్రమశిక్షణ కర్తవ్యం మరియు ఐక్యత, క్రమశిక్షణ దేశ యువతలో పాత్ర, సహృదయత, క్రమశిక్షణ, నాయకత్వం, లౌకిక దృక్పథం, సాహస స్ఫూర్తి మరియు నిస్వార్థ సేవ యొక్క ఆదర్శాలను పెంపొందించడం అని తెలిపారు.ర్యాలీ ప్రారంభస్థానం 9 గర్ల్స్ బెటాలియన్ ఎన్సిసి, అమ్మ హాస్పిటల్ రోడ్, సిక్యాంప్ సర్కిల్,గాయత్రి ఎస్టేట్ రోడ్-గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, బిర్లా గేట్, సి క్యాంప్ సర్కిల్, విజ్ఞాన్ మందిర్ విద్యాలయ చివరిగా 28 ఆంధ్ర బెటాలియన్ ముగిసింది.ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ కళాశాల,ఉస్మానియా కళాశాల, ఎస్ టి బి సి డిగ్రీ కళాశాల, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్, కర్నూల్ డిగ్రీ కాలేజ్ క్యాడేట్స్ పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో పవన్ కళ్యాణ్, లోకేష్ ల పై దాడులకు తెగబడ్డ

# వైసిపి రౌడీ మొక్కలు చర్యలు

**రియల్ ఎస్టేట్ మాఫియా రౌడీయిజంతో బెంబేలెత్తుతున్న ప్రజలు**

**అసెంబ్లీలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 22 సూర్య న్యూస్:** రాజనగరం నియోజవర్గంలో గథ వైసిపి రౌడీ మూకల దౌర్జన్యాలు, రియల్ ఎస్టేట్ మాఫియా అరాచకాలు దారుణంగా



పెరిగిపోయాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాజానగరం నియోజకవర్గంలో అత్యంత దారుణమైన పరిస్థితులు కళ్ళకు కట్టినట్లు కనిపించా యన్నారు. ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు అప్పట్లో రాజానగరం నియోజకవర్గంలో పర్యటనకు వచ్చిన సమయంలో వైసీపీకి చెందిన రౌడీ మూకలు భౌతిక దాడులకు తెగబడ్డాయని గుర్తు చేశారు. సీతానగరం ప్రాంతంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నారా లోకేష్ విచ్చేసినప్పుడు వైసిపి ప్రజాప్రతినిధి కనుసన్నల్లో 500 మందికి పైగా రౌడీలు లోకేష్ ను అడ్డగించడానికి ప్రయత్నాలు చేశారన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి వెళ్లే క్రమంలో కాతేరు వద్ద వైసీపీ రౌడీ లు సుమారు 500 మంది కాపు గాయడంతో ప్రధాన రహదారి గుండా కాకుండా పుంత రోడ్ల ద్వారా రాజమండ్రి కి వెళ్లాల్సి వచ్చిందన్నారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు కోరుకొండ మండలానికి ఎన్నికల ప్రచారం సమయంలో వచ్చినపుడు గాడాల గ్రామం వద్ద వైసీపీకి చెందిన 500కు పైగా రౌడీ మూకలు దారి కాచి.. హడావిడి చేశారన్నారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న జనసై నికులను అడ్డగించి భౌతిక దాడులకు దిగి దౌర్జన్యాలతో బెంబేలెత్తించారని ఎమ్మెల్యే బలరా మకృష్ణ వివరించారు. జనసేన నాయకుడు నాతిపం దొరబాబు అనే వ్యక్తిని దారుణంగా కొట్టి కారును ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విధంగా రాజానగరం నియోజకవర్గంలో గత ఐదేళ్ల పాలనలో రౌడీయిజాలు, దౌర్జన్యాలు విచ్చలవిడిగా దోపిడీలు సాగాయని ఎమ్మెల్యే బలరామకృష్ణ పేర్కొన్నారు. ఈ దోపిడీలు దౌర్జన్యాలకు దిగిన వైసిపి నాయకులు అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రియల్ మాఫియా దుర్మార్గాలురాజనగరం నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాఫియా దారుణంగా ప్రజలను మోసం చేసి.దోపిడీలకు దిగిందని ఎమ్మెల్యే బలరామకృష్ణ తెలిపారు. వైసిపి నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో ఒక మాఫియా సామ్రాజ్యాన్ని రాజానగరంలో నడిపిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాజనగరం నియోజకవర్గంలో పాలచర్ల, నిడిగట్ల, వెలుగు బంధ, రాజానగరం ప్రాంతాల్లో వైసీపీ నాయకులే వెంచర్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారని వివరించారు. ఒకే భూమిని ఇద్దరు ముగ్గురికి రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని చెరువులను కబ్జా చేసి ఆ భూములను అమ్మేసుకుంటున్నారని ఎమ్మెల్యే బలరామకృష్ణ చెప్పారు. ఈ రియల్ ఎస్టేట్ మాఫియా వల్ల మోసపోయిన బాధితులు ఇప్పుడు గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేస్తున్నారని న్యాయం చేయాలని కోరుతున్నారన్నారు. అధికారులు అండగా ఉండటంవల్ల గత వైసిపి ప్రభుత్వం హయాంలో మోసపోయిన బాధితులకు న్యాయం జరగలేదన్నారు. చట్టపరంగా, న్యాయపరంగా పోరాటాలు చేయలేక ఎంతోమంది తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి రియల్ ఎస్టేట్ మాఫియా వల్ల మోసపోయిన వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గిరిజన సమస్యలను పరిష్కరించాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**విడవలూరు నవంబర్ 22 సూర్య న్యూస్** గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టితో సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులు ఆదేశించారు. ఆయన శుక్రవారం



నాడు విడవలూరు మండలం పార్లపల్లి ఎస్టీ కాలని ని అధికారు లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్టిలకు అవసరమైన ఆధార్ కార్డులు,ఉపాధి హామీ, గృహనిర్మాణ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో కొంతమంది ఎస్టీ నాయకులు ముఖ్యంగా యానాదులు ఎదుర్కొం టున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (%ూా=ఙ%) సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్టి మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. గత రెండు మూడు నెలలుగా ఎస్టీలకు ఆధార్ కార్డులు బర్త్ సర్టిఫికెట్లు అందించే అంశాలను సమీక్ష చేస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. 2000 మందికి ఆధార్ కార్డులు అందించాలని అనుకున్నామని అయితే అడ్డంకులు ఎదుర్కొంటూ ఇప్పటివరకు 200 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల స్థలాల కేటాయింపు ఇల్లు నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆధార్ కార్డులు ఉన్న వారందరికీ జాబు కార్డులు అందించి ఉపాధి హామీ పనులు కల్పిస్తామన్నారు. ఉపాధి



హామీ పనులపై ఆసక్తి ఉన్న పేద ఎస్టీలు ఉపాధి పనులకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఉపాధి హామీ కింద వంద రోజులు పనులు పొందే అవకాశం ఉందన్నారు. ఆ 100 రోజుల్లో సుమారు 20,000 వరకు ఆదాయం వస్తుందన్నారు. ఉపాధి హామీ పనులను ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవోలు తాసిల్దారులు వీఆర్వోలు గ్రామ కార్యదర్శి సమిష్టిగా ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ అధికారులు వారికి అవసరమైన భూములు గుర్తించి ఇండ్ల నిర్మాణం చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ, గృహ నిర్మాణ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐటీడీఏ అధికారులు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎస్టీల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు జల జీవన్ మిషన్ కింద ప్రతి ఎస్టి ఇంటికి సంవత్సరం లోగా కొళాయి కనెక్షన్ ఇస్తామని కలెక్టర్ చెప్పారు. ఎస్టీలలో అక్షర జ్ఞానం లేని వారు కనీసం చదవటం రాయడం నేర్చుకోవాలని కలెక్టర్ కోరారు. నార్త్ రాజుపాలెం వినాయక ఎస్టీ కాలనీవాసులు తమకు త్రాగునీటి వసతి లేదని కాలువ నీరు వాడుకుంటున్నామని తెలపటంతో రాజుపాలెం నుండి పైపులను ఎక్స్టెండ్ చేసి ట్యాంక్



ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. పిల్లలను అంగన్వాడికి పంపాలని ఎస్టిలకు సూచించారు. తాము ఉంటున్న గుడిసెల్లో విషపురుగులు వస్తున్నాయని తమకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ను ఎస్టీలు కోరారు. ఇళ్ల నిర్మాణంలో ఎస్టీల అభిప్రాయాలను తెలుసుకుని ఇల్లు నిర్మాణం చేపట్టాలని హౌసింగ్ పీడీ వేణుగోపాలకు సూచించారు. సమస్యల పరిష్కారం కేవలం కలెక్టర్ వాళ్ళే కాదని స్థానికంగా ఉండే తహసిల్దార్ ఎంపీడీవో వీఆర్వో గ్రామ కార్యదర్శి ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఏఆర్డి సంస్థ నిర్వాహకులు బషీర్ గిరిజనుల సమస్యలను కలెక్టర్కు వివరించి వినతి పత్రాల అందజేశారు. ఈ పర్యటనలో ఆర్డీవో వంశీకృష్ణ, హౌసింగ్ పిడి వేణుగోపాలు, ఐటిడిఏ పిఓ పరిమళ , విడవలూరు తహసిల్దార్ చంద్రశేఖర్ ,ఎంపీడీవో నగేష్ కుమారి ,వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు, తాత బాల, పి. ఏసేబు తదితరులు పాల్గొన్నారు.